




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 228 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ గురువారం 24 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :228 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 24 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం

- వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు... హంతకులకు మాస్ వార్నింగ్
- ఒంగోలులో మొన్న టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య
- నిన్న అమ్మనబ్రోలు గ్రామానికి వచ్చిన చంద్రబాబు
- వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు పరామర్శ



**పెన్ పవర్ డెస్క్:**ఒంగోలులో మొన్న రాత్రి హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చేరుకున్న సీఎం, వీరయ్య చౌదరి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం, వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలుస్తోంది.అమ్మనబ్రోలుకు చేరుకున్న ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణ రెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు శాసనసభ్యులు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. వారు కూడా వీరయ్య చౌదరి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని వెల్లడించారు. కరడుగట్టిన నేరస్తుల కంటే దారుణంగా హత్య చేశారని, 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయంటే ఎలా చంపారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వారు భూమ్మీద ఉండేందుకు అనర్హులు... వారిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఇంత ఘోరానికి పాల్పడిన వ్యక్తులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని, తద్వారా వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తామని చెప్పారు. వీరయ్య చౌదరి ఎంతో సమర్థుడైన నాయకుడని, పార్టీకి ఎన్నో సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. లోకేశ్ తో పాటు పాదయాత్రలో 100 రోజుల పాటు తిరిగాడని గుర్తు చేసుకున్నారు. ఎవరికి కష్టం వచ్చినా ఆదుకునే వ్యక్తి... పిలిస్తే పలికే నేత వీరయ్య... ఇలాంటి వ్యక్తిని చంపేశారని, నిందితులను వదిలిపెట్టే ప్రశ్నే లేదని పునరుద్ఘాటించారు. నిందితులు ఎంత తెలివైనవాళ్లు అయినా ఎక్కడో ఒక చోట క్లూస్ వదిలిపెడతారని, వారు ఎక్కడున్నా గాలించి పట్టుకుంటామని అన్నారు. హంతకుల కోసం 12 బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. ఈ మండలంలో టీడీపీకి 10 వేల ఓట్ల మెజారిటీ వచ్చిందంటే వీరయ్య చౌదరి సత్తా ఏంటో అర్థమవుతుందని అన్నారు. ఇటువంటి మంచి నాయకుడ్ని కోల్పోవడం బాధ కలుగుతుందని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలో ఉండి కూడా ఇలాంటి ఘోరాలు జరుగుతుండడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిక... మీరు కూడా కాలగర్భంలో కలిసిపోతారు జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు.

కార్యకర్తలు భయపడొద్దని, ఓ కుటుంబ పెద్దగా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నేర రాజకీయాలు చేసే పరిస్థితి కనిపిస్తోందని, అలాంటి వారిని అందరినీ తుదముట్టించే వరకు ఈ పోరాటం ఆగదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

- ఉగ్రవాదులకు రక్షణ మంత్రి గట్టి జవాబు
- దాడికి పాల్పడిన వారికి, వెనకుండి నడిపించిన వారికీ గట్టి సమాధానం ఇస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టీకరణ




**పెన్ పవర్ డెస్క్:**జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులు, పౌరులే లక్ష్యంగా జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడిపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ దాడిలో పలువురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, వారి వెనకుండి నడిపించిన సూత్రధారులను విడిచిపెట్టబోమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఉగ్రవాదం పట్ల భారత్ ఏమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు.దాడి ఘటన అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌తో సమావేశమయ్యారు.

వివరాలు 2లో..

## కదిరి మున్సిపాలిటీలో వైసీపీకి షాక్.. నెగ్గిన అవిశ్వాసం!



- శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం సఫలం
- ఛైర్‌పర్సన్ నజీమున్నీసా, వైస్ ఛైర్మన్లపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం
- మొత్తం 36 మందికిగానూ 25 మంది కౌన్సిలర్లు తీర్మానానికి అనుకూలంగా ఓటు
- అవిశ్వాస సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజరు
- కదిరి మున్సిపాలిటీ కూటమి వశం కావడంతో టీడీపీ సంబరాలు

**పెన్ పవర్ డెస్క్:** శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నీసాతో పాటు వైస్ ఛైర్మన్లు గంగాదేవి, రాజశేఖర్ రెడ్డిలపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ పరిణామంతో కదిరి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ఖాతాలోకి చేరింది. కదిరి మున్సిపాలిటీలో మొత్తం 36 వార్డులు ఉండగా, అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు 25 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. హాజరైన సభ్యులందరూ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్లకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గినట్లు అధికారులు ప్రకటించారు. కాగా, అధికార వైసీపీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు ఈ సమావేశానికి హాజరు కాలేదు. ఎమ్మెల్యే కందికుంట

వివరాలు 2లో..

## ప్రధాని మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం..

- జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి
- అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- మోదీ నివాసంలో కీలక సమావేశం
- భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ



**పెన్ పవర్ డెస్క్:**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో, దేశ రాజధాని న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమైంది.

వివరాలు 2లో..

## ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం

- ఉత్తరాంధ్రకు ఖరీఫ్ నాటికి గోదావరి జలాలు అందించడమే లక్ష్యమని నిమ్మల వెల్లడి
- పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 8 ప్యాకేజీలుగా వేగవంతం
- రూ.1200 కోట్లతో పనులు... జూన్ కల్లా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు

వివరాలు 2లో..



## మహిళకు టోకరా వేసిన కేసులో అఘోరీకి రిమాండ్

- పూజల పేరుతో మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు
- అఘోరీని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:** ప్రత్యేక పూజల పేరుతో ఓ మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు చేసి మోసగించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అఘోరీకి చేవెళ్ల కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు అఘోరీని అదుపులోకి తీసుకుని, అనంతరం కోర్టు ముందు హాజరుపరిచారు. వివరాల్లోకి వెళితే, ఓ మహిళ తన సమస్యల పరిష్కారం కోసం

వివరాలు 2లో..



## దివ్యాంగుడైన ట్రైనర్ తో నేలపై కూర్చొని మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్

- ఏలూరు జిల్లా బుట్టాయిగూడెంలో మంత్రి నాదెండ్ల పర్యటన
- గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రం ప్రారంభం
- స్థానికులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి నాదెండ్ల



**పెన్ పవర్ డెస్క్:**ఏజెన్సీ ప్రాంత గిరిజనుల నైపుణ్యానికి, ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తూ ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం పులి రాముడు గూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల

వివరాలు 2లో..

## టర్కీలో భూకంపం.. ఇళ్ల నుంచి పరుగు తీసిన ఇస్తాంబుల్ వాసులు

- టర్కీలో 6.2 తీవ్రతతో భూకంపం
- ప్రధాన నగరం ఇస్తాంబుల్‌లో కంపించిన భూమి
- ఇస్తాంబుల్‌కు నైరుతి దిశలో 40 కి.మీ దూరంలో భూకంప కేంద్రం
- బల్గేరియా, గ్రీస్, రొమేనియాలలో కూడా ప్రకంపనలు

**పెన్ పవర్ డెస్క్:**టర్కీలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.2 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు ఆ దేశ అత్యవసర నిర్వహణ సంస్థ (ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా ఇస్తాంబుల్‌లో బలమైన ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించిన వివరాల ప్రకారం, ఇస్తాంబుల్ నగరానికి నైరుతి దిశగా సుమారు 40 కిలోమీటర్ల దూరంలో, భూమికి 10 కిలోమీటర్ల లోతున భూకంప

వివరాలు 2లో..



## పహల్గామ్ దాడి: భారత్‌కు ప్రపంచ దేశాల సంఘీభావం







- జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రపంచ నేతల తీవ్ర ఖండన
- ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, మారిషస్, న్యూజిలాండ్, సింగపూర్ అధినేతల దిగ్భ్రాంతి, సంతాపం
- భారత ప్రధాని మోదీకి ఫోన్ చేసి సంఘీభావం తెలిపిన ఆస్ట్రేలియా, మారిషస్ ప్రధానులు
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటన

వివరాలు 2లో..

## ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి హతమార్చడం దారుణం

- పహల్గామ్ ఉగ్రదాడిపై ఎంఐఎం అధినేత ఒవైసీ స్పందన
- దాడికి నిఘా వైఫల్యమే కారణమని తీవ్ర ఆరోపణ.
- కేంద్రం జవాబుదారీతనం వహించాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన భయానక ఉగ్రవాద దాడి ఘటనపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఈ దాడి పూర్తిగా నిఘా వైఫల్యం వల్లే జరిగిందని ఆయన ఆరోపించారు. నేడు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఒవైసీ, ఈ దుశ్చర్యకు నరేంద్ర మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ఘటనను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### దువ్వాడను ఆలస్యంగానైనా వదిలించుకున్నారా?

# లేకుంటే ఇది కూడా డ్రామానేనా?

వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను ఆ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ నాయకత్వం దువ్వాడ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తున్నట్లు వైసీపీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర కార్యాలయం నుంచి ఈ ఉత్తర్వులు రావడంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని అర్థమవుతుంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్లు దువ్వాడపై వరసగా ఫిర్యాదులు రావడంతోనే శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసినట్లు ప్రకటనలో తెలిపింది. అయితే ఇది ఒక నాటకంగా ప్రత్యర్థి పార్టీలు చెబుతున్నాయి. ఎప్పుడో తీసుకోవాల్సిన నిర్ణయం ఇప్పుడు తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి కూడా దువ్వాడను తప్పిస్తేనే జనం నమ్ముతారంటున్నారు.

**అనంత బాబు విషయంలోనూ...**

గతంలోనూ ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలోనూ ఇదే జరిగిందన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఘటనలో నాడు అనంతబాబు జైలుకు వెళ్లారు. నిందితుడిగా చేర్చిన పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దళిత వ్యక్తిని చంపడమే కాకుండా తన కారులోనే పార్శిల్ చేసి ఇంటికి తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన వైనం అప్పట్లోనే సంచలనం కలిగించింది. అయితే అనంతబాబుపై పార్టీ పరంగా చర్యలు తీసుకున్న వైసీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ పదవి నుంచి మాత్రం వేటు వేయలేకపోయింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పనిచేయకపోవడంతో ఆ ఘటన పార్టీ ఓటమికి ఒక కారణంగా మారిందనే చెప్పాలి.

**కొత్తగా జరిగింది కాదే...**

ఇక దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం కొత్తగా జరగట్లేదు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తంతు ఇది. దాదాపు ఏడాది కాలం నుంచి ఈ డ్రామా నడుస్తుంది. దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి, ఇద్దరు కుమార్తెలు ఆయన ఇంటివద్ద ఆందోళనకు దిగారు. .దువ్వాడ శ్రీనివాస్ తో వాణి వివాహమయింది. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు. అయితే గత కొంత కాలం నుంచి ఇద్దరూ విడిపోయి ఉంటున్నారు. దువ్వాడ శ్రీనివాస్ గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అంతకు ముందు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేశారు. ఓటమి పాలు కావడంతో ఆయనకు వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తర్వాత 2024 ఎన్నికల్లో టెక్కలి సీటును కూడా దువ్వాడ శ్రీనివాస్ కే జగన్ కేటాయించారు. దీంతో పాటు మాధురి అనే మహిళతో బయట చక్కర్లు కొడుతున్నారు. అయినా సరే ఇప్పటి వరకూ పార్టీ చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఇంతకాలం వెయిట్ చేసి...**

వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీలో రచ్చ మొదలయింది. ఇది టెక్కలిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రచ్చ అయింది. పార్టీకి కూడా తలనొప్పిగా మారింది. ఒక ఎమ్మెల్సీగా ఉండి భార్యకు విడాకులు ఇవ్వకుండా దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో సహజీవనం చేస్తున్నారని ఆయన భార్య వాణి ఆరోపిస్తున్నారు. ఆమె ట్రాప్ లో పడి తమను పూర్తిగా వదిలేశారంటున్నారు. గత కొంతకాలంగా దువ్వాడ శ్రీనివాస్, మాధురి కలసి టూర్లు చేస్తున్నారు. అయినా పార్టీ పట్టించుకోలేదు. తిరుమలలోనూ ఫొటో షూట్ వివాదంగా మారింది. అయినా చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు తాజాగా ఆయనపై సస్పెన్షన్ వేట వేయడం డ్రామాగానే చూడాల్సివస్తుందని, పార్టీకి ఉత్తరాంధ్రలో జరుగుతున్న డ్యామేజీని కాపాడుకోవడానికే ఇప్పుడు సస్పెన్షన్ వేటు వేశారంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. అందులో నిజం కూడా ఉంది కదా?

# కదిరి మున్సిపాలిటీలో వైసీపీకి షాక్.. నెగ్గిన అవిశ్వాసం!

- మొదటి పేజీ తరువాయి

వెంకటప్రసాద్ ఓటు అవసరం లేకుండానే కోరం ఉండటంతో తీర్మానం ఆమోదం పొందింది. గత కొంతకాలంగా ఛైర్‌పర్సన్ నజీమున్నీసాపై సొంత పార్టీ కౌన్సిలర్ల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోందని, అభివృద్ధి పనులు జరగడం లేదని, పరిపాలనలో పారదర్శకత లోపించిందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే టీడీపీ మద్దతుతో కొందరు కౌన్సిలర్లు అవిశ్వాస నోటీసు ఇచ్చారు. తీర్మానం నెగ్గడంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో కదిరి మున్సిపాలిటీలో అవినీతి పెరిగిపోయిందని, పరిపాలనా సౌలభ్యం కొరవడిందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశాలు కూడా సరిగా నిర్వహించలేని దుస్థితి నెలకొందన్నారు. అవిశ్వాసానికి మద్దతు తెలిపిన వైసీపీ కౌన్సిలర్లతో సహా సభ్యులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. హిందూపురం తర్వాత కదిరి మున్సిపాలిటీ కూడా కూటమి వశం కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

# మహిళకు టోకరా వేసిన కేసులో అఘోరీకి రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

అఘోరీని ఆశ్రయించారు. ప్రత్యేక పూజలు చేస్తే అన్ని కష్టాలు తొలగిపోతాయని నమ్మించిన అఘోరీ, సదరు మహిళ నుంచి దశలవారీగా సుమారు రూ.10 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అయితే, ఎంతకాలమైనా తన సమస్యలు తీరకపోవడం, అఘోరీ ప్రవర్తనపై అనుమానం రావడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అఘోరీని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ప్రాథమిక ఆధారాలు, వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, అఘోరీకి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో అఘోరీని సంగారెడ్డి సబ్ జైలుకు తరలించారు.

ఈ సందర్భంగా అఘోరీ మాట్లాడుతూ, తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి కేసు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని, తాను పోలీసుల దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని తెలిపింది. కాగా, అఘోరీ ఇటీవల వర్షిణి అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరిద్దరినీ పోలీసులు మధ్యప్రదేశ్, యూపీ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండగా గుర్తించారు. అఘోరీని అదుపులోకి తీసుకుని నార్సింగి పీఎస్ కు తరలించారు. మరోవైపు, వర్షిణిని కౌన్సిలింగ్ సెంటర్ కు తరలించినట్టు తెలుస్తోంది.

### ఉగ్రవాదులు ప్రజలను మతం అడిగి

# హతమార్చడం దారుణం

- మొదటి పేజీ తరువాయి

ఒక 'ఊచకోత'గా అభివర్ణించిన ఒవైసీ, ఉగ్రవాదులు మతం అడిగి అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా హతమార్చారని అన్నారు. "పహల్గామ్‌లో మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు అమాయక ప్రజలను విచక్షణారహితంగా చంపారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనకు నిఘా వైఫల్యమే కారణం" అని ఆయన స్పష్టం చేశారు. ఇది గతంలోని ఉరి, పుల్వామా సంఘటనల కన్నా ప్రమాదకరమైనదని, తీవ్ర విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని, బాధిత కుటుంబాలకు సాధ్యమైనంత త్వరగా న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. నిన్న కూడా ఒవైసీ ఈ దాడిని ఖండించారు. సైనిక దుస్తుల్లో వచ్చి అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకోవడం హేయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. కాగా, మంగళవారం నాడు అనంత్‌నాగ్ జిల్లా పరిధిలోని పహల్గామ్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. 'మినీ స్విట్జర్లాండ్'గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో పర్యటిస్తున్న పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు.

### పహల్గాం దాడికి త్వరలోనే

# గట్టి జవాబు ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి సమీప భవిష్యత్తులోనే గట్టి సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు. "దాడి చేసిన వారిని పట్టుకోవడమే కాదు, ఈ కుట్ర వెనుక తెరచాటున దాగి ఉన్న వారిని కూడా వదిలిపెట్టం. దాడి చేసిన వారిని, వారి వెనుక ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ ఐక్యంగా ఉందని, ఉగ్రవాదం పట్ల తమది 'జీరో టాలరెన్స్' విధానమని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. అవసరమైన, తగిన ప్రతిచర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. భారత్ ఒక ప్రాచీన దేశమని, ఉగ్రవాదానికి భయపడదని అన్నారు.

# పహల్గామ్ దాడి: భారత్‌కు ప్రపంచ దేశాల సంఘీభావం

**పెన్ పవర్ డెస్క్:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన దారుణ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఈ హేయమైన చర్యలో పదుల సంఖ్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల పలు దేశాధినేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో భారత్‌కు అండగా ఉంటామని, ఉగ్రవాదంపై పోరులో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు.

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ బుధవారం స్పందిస్తూ, పహల్గామ్‌లో జరిగినది హేయమైన ఉగ్రదాడి అని పేర్కొన్నారు. వివిధ వర్గాలకు చెందిన అనేక మంది స్త్రీ, పురుషులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాల దుఃఖాన్ని పంచుకుంటున్నామని, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోట్ కూడా ఈ అమానవీయ దాడి నేపథ్యంలో భారత్‌కు తమ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని స్పష్టం చేశారు.

ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ నేరుగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. జమ్మూ కశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్న ఈ అర్థరహిత హింస యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియా, భారత్ మంచి మిత్రులని, ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని అల్బనీస్ హామీ ఇచ్చారు. ఉగ్రవాదంపై పోరులో సహకారం అందిస్తామని తెలిపారు. మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గులామ్ కూడా ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని పిరికిపంద చర్యగా ఖండించారు. అమాయకుల హత్య పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ దుఃఖ సమయంలో భారత ప్రజలకు అండగా ఉంటామని, ఉగ్రవాదంపై పోరులో ఇరు దేశాలు ఐక్యంగా నిలుస్తాయని రామ్‌గూలమ్ స్పష్టం చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సైతం కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతికరమని, ఈ కష్ట సమయంలో న్యూజిలాండ్ ప్రజల ఆలోచనలు భారత ప్రజలతోనే ఉన్నాయని ఆయన 'ఎక్స్' లో పేర్కొన్నారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ కూడా పహల్గామ్ దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని సింగపూర్ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ సమయంలో భారత్‌కు అండగా నిలుస్తామని తెలిపారు. మంగళవారం నాడు పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయ ప్రాంతంలో పర్యాటకులపై ఈ దాడి జరిగింది. సమీపంలోని దట్టమైన అడవుల నుంచి వచ్చిన ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో పర్యాటకులు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటిగా భావిస్తున్నారు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ఈ దాడికి బాధ్యత వహించినట్లు ప్రాథమిక నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై అధికారిక ధృవీకరణ ఇంకా రావాల్సి ఉంది. ఈ దాడి నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. లోయ వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, అదనపు బలగాలను మోహరించారు.

### ప్రధాని మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల

# కేబినెట్ కమిటీ సమావేశం..

- మొదటి పేజీ తరువాయి

లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరుగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ భేటీకి అధ్యక్షత వహిస్తున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జయశంకర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీరితో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ త్రిపాఠి, ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమన్ ప్రీత్ సింగ్‌లు కూడా హాజరై తాజా భద్రతా పరిస్థితులపై చర్చిస్తున్నట్లు సమాచారం. పహల్గాం ఉగ్రదాడి అనంతరం జమ్మూకశ్మీర్‌లోని భద్రతా పరిస్థితులు, తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, పహల్గాం దాడికి సంబంధించి భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు, భద్రతాపరమైన అంశాలపై కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. కాగా, ఈ సీసీఎస్ సమావేశానికి ముందే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గాం దాడికి పాల్పడిన వారిని ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేసిన విషయం గమనార్హం. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుతం జరుగుతున్న ఉన్నత స్థాయి సమావేశం అనంతరం కీలక ప్రకటన వెలువడే అవకాశం కనిపిస్తోంది.

### దివ్యాంగుడైన ట్రైనర్ తో నేలపై కూర్చొని మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్

- మొదటి పేజీ తరువాయి

శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ప్రారంభించారు. మంత్రి నాదెండ్ల స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా, పలు అభివృద్ధి కార్యక్రమాలపై హామీ ఇచ్చారు.

**నేలపై కూర్చుని ఆప్యాయంగా పలకరింపు**

శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం, మంత్రి నాదెండ్ల మనోహర్ అక్కడి శిక్షకుడు, దివ్యాంగుడైన మారయ్యతో ప్రత్యేకంగా మాట్లాడారు. మారయ్య నేలపై కూర్చొని ఉండటాన్ని గమనించిన మంత్రి, తాను కూడా నేలపైనే కూర్చుని శిక్షణా కార్యక్రమం, కేంద్రం పనితీరు గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ, "ఈ కేంద్రంలో మూడు నెలల పాటు వెదురు హస్తకళలపై శిక్షణ ఇస్తాం. ఐటీడీఏ సహకారంతో శిక్షణకు అవసరమైన పరికరాలు అందిస్తున్నాం. ఏడాదికి నాలుగు బ్యాచ్‌లలో, ఒక్కో బ్యాచ్‌లో 200 మంది గిరిజన యువతకు శిక్షణ ఇస్తాం" అని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి యూనిట్లు స్థాపించుకునేందుకు బ్యాంకుల ద్వారా రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందించే ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. తాము తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని మారయ్య మంత్రిని కోరగా, తక్షణమే చర్యలు తీసుకుంటానని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు.

**గిరిజన ఉత్పత్తులకు జాతీయ స్థాయి గుర్తింపు**

అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పండే పంటలకు, హస్తకళల ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. "గిరిజన ప్రాంతాల్లో అపారమైన సహజ వనరులు, సారవంతమైన భూములు ఉన్నాయి. కానీ, ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించక గిరిజనులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు గిరిజన సహకార సంస్థ (జిసిసి) ను బలోపేతం చేస్తాం" అని అన్నారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు.

**స్థానిక సమస్యలపై తక్షణ స్పందన**

ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య ఉందని చెప్పగా, గురువారం నుంచే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఐటీడీఏ పీఓను మంత్రి ఆదేశించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, మే 1వ తేదీ నుంచి బస్సు సర్వీసు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల సమస్యను ఏడాదిలోగా పరిష్కరిస్తామని తెలిపారు. వైద్య సేవలపై ఫిర్యాదు చేయగా, ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటలకల్లా ఓపీ పూర్తి చేయాలని, మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

# టర్కీలో భూకంపం.. ఇళ్ల నుంచి పరుగు తీసిన ఇస్తాంబుల్ వాసులు

- మొదటి పేజీ తరువాయి

కేంద్రం కేంద్రీకృతమై ఉంది. భూకంప తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇస్తాంబుల్ వాసులు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. టర్కీతో పాటు పొరుగున ఉన్న బల్గేరియా, గ్రీస్, రొమేనియా దేశాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. భూకంపం వల్ల జరిగిన ఆస్తి నష్టం లేదా ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. సహాయక బృందాలు అప్రమత్తమై పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. 2023 ఫిబ్రవరిలో సంభవించిన పెను భూకంప విషాదం నుంచి టర్కీ పూర్తిగా తేరుకోలేదు. అప్పుడు 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం దేశంలో తీవ్ర విధ్వంసం సృష్టించింది. ఆ మహా విపత్తులో ఒక్క టర్కీలోనే 53,000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సిరియాలో కూడా సుమారు 6,000 మంది మరణించారు.

# ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం

**పెన్ పవర్ డెస్క్:** పోలవరం ప్రాజెక్టు పనులు, ముఖ్యంగా ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఈ ఖరీఫ్ నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీర్-ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తితో కలిసి తొండంగి మండలం బెండపూడి, శంఖవరం మండలం అన్నవరం వద్ద నిర్మిస్తున్న పంపా ఆక్విడెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎడమ కాలువ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు.

"ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు పోలవరం ఎడమ కాలువను సందర్శించి, జూన్ 25 కల్లా మొదటి దశ పనులు పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకునేందుకు తక్షణమే రూ.1200 కోట్లు మంజూరు చేసి, టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభించాం" అని మంత్రి వివరించారు. ఎడమ కాలువ పనులను మొత్తం 8 ప్యాకేజీలుగా విభజించి

ఏకకాలంలో పనులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొన్నిచోట్ల పనులు క్లిష్టంగా ఉన్నాయని, ముఖ్యంగా పంపా ఆక్విడెక్ట్ వద్ద ఇటీవల వరకు నీరు నిలిచి ఉండటం, ఇప్పుడు నీటిని తోడి లోతుగా ఫౌండేషన్ పనులు (సుమారు 100 అడుగుల లోతు) చేయాల్సి రావడం సవాలుగా ఉందని అన్నారు. పోలవరం ప్రధాన డ్యామ్ పనుల పురోగతి గురించి మాట్లాడుతూ, డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఏప్రిల్ 20 నాటికి 200 మీటర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే రెండు కట్టర్లు పనిచేస్తుండగా, ఈ నెలాఖరుకు మూడో కట్టర్ రానుందని చెప్పారు. డిసెంబర్ 2025 నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మొత్తం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే సాంకేతిక అంశాలు అనుకూలిస్తే 2027 జూన్ నాటికి, అంటే గోదావరి పుష్కరాల సమయానికి పూర్తి చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

# మూడవ అడిషనల్ జిల్లా జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :**నూతనంగా నియమితులైన మూడవ అడిషనల్ జిల్లా జడ్జి జస్టిస్ జి.ఆనందిని బుధవారం కాకినాడ కోర్టు కాంప్లెక్స్ లో ఆమె కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మూడవ అడిషనల్ జిల్లా జడ్జి జస్టిస్ జి.ఆనందినితో జిల్లాలకు సంబంధించిన పలు విషయాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ చర్చించారు. కార్యక్రమంలో కాకినాడ పట్టణ తహసీల్దార్ వి.జితేంద్ర ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 25న పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ఈనెల 25న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా పిఠాపురంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం, రచ్చబండ కార్యక్రమం, మహిళ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ వంటి కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. హెలిప్యాడ్ ను పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందని, హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను హౌసింగ్ పీడీ అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆర్ఆర్బీహెచ్ఆర్ పాఠశాలలో నిర్వహించే రచ్చబండ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని ఈ కార్యక్రమాన్ని అవసరమైన ఏర్పాట్లను జిల్లా రెవిన్యూ అధికారి, డ్వామా పీడీ, కాకినాడ ఆర్డీవో పర్యవేక్షించాలన్నారు. యు కొత్తపల్లి గ్రామంలో నిర్మించనున్న నూతన టీటీడీ కళ్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ ఏర్పాట్లను జేడ్పీ సీఈవో చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రథాలపేట అంబేద్కర్ సామాజిక భవనంలో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళల విద్యార్థులకు కుట్టు మిషన్లు, వ్యవసాయశాఖ ద్వారా రైతులకు యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏర్పాటులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ చూడాలన్నారు. అనంతరం పిఠాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా ఆస్పత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీసీఎస్హెచ్ఎస్, ఏపీఎంఎస్ఐడిసి అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మీడియా ప్రతినిధులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సమాచార పౌర సంబంధాల అధికారులు చూడాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున తగినంత తాగునీరు, బట్టర్ మిల్క్, ఇతర స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి కాన్వాయ్ దగ్గర గ్రీవెన్స్ స్వీకరణ దగ్గర ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్టంగా బారికేడ్లను ఏర్పాటు చేయాలని రోడ్డు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద విద్యుత్ స్తంభాలు పనులను విద్యుత్ శాఖ చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్.. ఎస్పీ, జేసీ, సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి ఏర్పాటుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మనిష్ పాటిల్ దేవరాజ్, అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్యవాడలో సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి సుభాష్.



**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 23:** పల్లెలు పచ్చగా ఉంటేనే, దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కె. గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో రూ. 89.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్ లను బుధవారం మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. సత్యవాడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం, మండల ప్రజా పరిషత్ నిధులు హెచ్చించి మొత్తం 21 సీసీ రోడ్లు, ఒక డ్రైన్ నిర్మాణానికి సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించడం పట్ల కూటమి నాయకులు గ్రామస్తులు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. దేశాభివృద్ధిలో గ్రామాల పాత్ర కీలకమైనదన్నారు. గత వైసిపి పాలనలో ప్రజలకు మౌలిక సదుపాయాలు సైతం కల్పించలేని స్థితిలో పాలన చేశారని విమర్శించారు. గత ఐదేళ్లలో అభివృద్ధిని అటకెక్కించారని, ఆ ఫలితాన్ని మూట కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రణాళిక బద్ధంగా రామచంద్రపురం నియోజవర్గం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్తానన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలపై సమగ్ర నివేదిక తయారుచేసి నిధులు రప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ 10 మాసాల పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాసరావు, తహసిల్దార్ బి. మృత్యుంజయరావు, పంచాయతీ సెక్రెటరీ జె సూర్య గౌతమి, జేఈ యేసు రత్నం, వ్యవసాయ శాఖ ఏడి బి రవికుమార్, ఏవో బలుసు రవి, ఎలక్ట్రికల్ ఏ ఈ టి భాస్కర్, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు గంధం పళ్ళం రాజు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు తోట త్రిమూర్తులు**

**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్23:**మండపేట: వైసీపీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పిఎసి) తొలి సమావేశం జరిగింది. పీఏసీ పునర్వ్యవస్థీకరణ తర్వాత జరిగిన ఈ మొదటి సమావేశంలో పార్టీ అధినేత జగన్ 33 మంది నాయకులను కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ తనను పీఏసీ సభ్యునిగా ఎన్నుకున్నందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసే రాష్ట్రంలో వైసీపీ పునర్వైభవానికి పాటుపడతానని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు వ్యూహాలు,



ప్రజల్లోకి పార్టీ కార్యకలాపాలను ఏ విధంగా తీసుకెళ్లాలి అనేదానిపై అధినేత జగన్ దిశా నిర్దేశం చేసినట్టు ఆయన తెలిపారు.

# 10వ తరగతిలో61 శాతం ఉత్తీర్ణత

**పదిలో 579 మార్కులు సాధించిన బొర్రంపాలెం జి ఎన్ ఆర్ విద్యా సంస్థ విద్యార్థిని మౌనిక.**







**టి నరసాపురం, పెన్ పవర్, ఏప్రియల్ 23:**
మండలంలో 10వ తరగతిలో 61శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి టి రామ్మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు 415 మంది విద్యార్థులు హాజరు కాగా 253 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మండలంలో టి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పసుపులేటి ఆశా శ్రీ శౌర్య, బొర్రంపాలెం జి ఎన్ ఆర్ విద్యా సంస్థ నుంచి జి మౌనిక లు 579 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల విద్యార్థి ఎల్ వరుణ్ సందేశ్ 578 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. మొదటి స్థానం, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా ఎం ఈ ఓ టి రామ్మూర్తి అభినందించారు.

# ఉగ్రవాద దాడులను నిరసిస్తూ ప్రత్తిపాడు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ







**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** జమ్ము కాశ్మీర్ లో బైసరన్ ప్రాంతంలో పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హత మార్చడాన్ని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులు పెంటకోట మోహన్, దాసం శేషారావు తీవ్రంగా ఖండిస్తూ మృతులకు సంతాపం తెలియచేసి నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో పంచాయితీ కార్యాలయం నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకు నియోజకవర్గ జనసైనికులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడిలో పర్యాటకుల మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు కొవ్వొత్తుల ర్యాలీ చేసి మరణించిన వారికి నివాళు లు అర్పించామని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉగ్రవాద దాడులపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాబు సుభాష్, రామకుర్తి కామేష్, గంగిరెడ్ల మణికంఠ, తలపంటి బుజ్జి, విజయ్, శీరం శ్రీను, పోసిన శ్రీను, గుండం సత్యనారాయణ, అచ్చే వీరబాబు నియోజకవర్గ నాలుగు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రగతిని పరుగులు పెట్టిస్తున్న పాలకొల్లు పాలకుడు మంత్రి రామానాయుడు



**రాష్ట్ర మంత్రి నిమ్మల పలు అభివృద్ధి శంకుస్థాపన**

**యలమంచిలి మండలంలో రూ. 2.20 కోట్లతో ప్రారంభం కానున్న అభివృద్ధి పనులు**

**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -20 :**రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి అంటేనే అభివృద్ధి, సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమం అంటే మంత్రి నిమ్మల రామానాయుడు. పాలకొల్లు నియోజకవర్గాన్ని ప్రతిపాదన నడపడానికి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో భాగంగా ఒక మండలానికి ఒకే రోజు రూ. 2 కోట్లకు పైగా నిధులు మంజూరు నకు అసాధారణం. రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడుకే అది సాధ్యం. టిడిపి ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉండి ఆయన ఎమ్మెల్యేగా ప్రజలు ఎప్పుడు ఆశీర్వదించి పిదప ఆయన బాధ్యతలు చేపట్టిన పాలకొల్లు నియోజవర్గానికి దేవుడు ప్రత్యక్షమై వరాల జల్లు కురిసినట్లేనని నియోజవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారంలో రాష్ట్రమంతా పర్యటించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో లక్షలాది రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధులు ప్రజలకు అందించడంలో.. గ్రావెల్ రోడ్లు, సిసి రహదారులు, తాగునీరు, డ్రైనేజీ పూడికతీత పనులు, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఇలా ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కే దక్కుతుంది అని నియోజక ప్రజలు ఒకవైపు.. మంత్రి రామానాయుడు సారధ్యంలో పార్టీ సేవకులుగా పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలు మరోవైపు వ్యక్తం చేస్తున్నారు. మంత్రి రామానాయుడు చేస్తున్న అభివృద్ధి పనులు స్థానికంగా ఉన్న నాయకత్వానికి ప్రజల నుంచి ప్రశంసలు రావడం సంతోషాన్నిస్తుందని నాయకులు కార్యకర్తలు ఆత్మ సంతృప్తితో చెబుతున్న మాట. రాష్ట్ర జనం శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆయన ఆయన కుటుంబము ఆయురారోగ్యాలతో ఉండాలని..పాలకొల్లు నియోజకవర్గంలో ఆయనే ఎమ్మెల్యేగా ఉండాలని.. రాష్ట్రంలో అనేక ఉన్నత పదవులు అధిరోహించాలని.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం.. ఎమ్మెల్యేగా రామానాయుడు ఉన్నంతవరకు ఈ కొదవ ఉండదని ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో మాంటిస్సోరి ప్రభంజనం







**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 23:**పదవ తరగతి ఫలితాలలో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సత్తా చాటింది. ఈ సందర్భంగా యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. శిరిగినీడి సత్యదేవ్ 590 మార్కులతో మండలంలో ప్రథమ స్థానాన్ని, చెరుకు సుమాంజలి 588 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానాన్ని, బండారు మేఘన (585), కూన రేణుక (585), మేకా లక్ష్మీ భవ్య (585) మార్కులతో మండలంలో తృతీయ స్థానాన్ని సాధించారని కరస్పాండెంట్ వి. వి.అనీష్ తెలియజేసారు. టి.తానియా (584), నాగుల్ల భవ్యశ్రీ (579), వెంపా కావ్యశ్రీ (577), నాయుడు అనిల్ కుమార్ (572) మార్కులు సాధించారని తెలిపారు. పరీక్షలకు హాజరైన 51 మంది విద్యార్థులలో 16మంది విద్యార్థులకు 550 పైచిలుకు మార్కులు, 31మందికి 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు. 47మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులను, సత్కరించి అభినందించారు.



## ప్రపంచ పుస్తక దినోత్సవ వేడుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 23:** మండలంలోని వాడపల్లి గ్రామంలోని ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అద్దేపల్లి సురేష్, చింతా శ్యాం కుమార్ లు పుస్తకం యొక్క ఆవశ్యకతను చిన్నారులకు వివరించారు. అనంతరం చిన్నారులు పుస్తకాన్ని చదివి సొంతంగా కథలను చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అద్దేపల్లి సురేష్, చింతా శ్యాం కుమార్ విద్యా కమిటీ చైర్మన్ కె. మణికంఠ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయం ఆలయానికి లక్ష 20 రూపాయలు కంబాల విరాళం



**గోకవరం పెన్ పవర్ ఏప్రిల్ 23:** శిథిలావస్థలో ఉన్న ఆలయాల అభివృద్ధి, నూతన ఆలయాల నిర్మాణమే ప్రధాన ధ్యేయమని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కోరుకొండ గ్రామంలోని అంకాలమ్మ చెరువు వద్ద ఉన్న శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ఠ, అన్నసమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలిత అయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, పూల మాలలతో సత్కరించారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ కోదండ రామాలయం ఆలయానికి లక్ష 20 వేలు రూపాయలు, అన్న సమారాధనకు టన్ను బియ్యం విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. రంపచోడవరం, రాజానగరం, జగ్గంపేట మూడు నియోజకవర్గాలలో ఆలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. కోరుకొండ లోని ఆలయాల అభివృద్ధికి 15 లక్షల రూపాయలు వరకు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మూడు నియోజకవర్గాలు నా కుటుంబం లాంటివని తెలిపారు. స్థల సేకరణ చేస్తే కోరుకొండలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరించి, నిర్మాణానికి సహాయం అందిస్తానన్నారు. శ్రీ రంగనాథ స్వామి ఆలయ నిర్మాణానికి కోటి రూపాయల వరకు ఖర్చు అవుతుందని కమిటీ వారు గతంలో తెలిపారని, వారు ముందుకు వస్తే ఆలయ నిర్మాణానికి సహకారం అందజేస్తానన్నారు. పేదల ఉచిత బియ్యం పంపిణి, మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం బంగారు వరలక్ష్మి కానుక నిర్వహించి, ఒక గ్రాము బంగారం ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ప్రతి జాతరలో అమ్మవారి కానుకగా పట్టు చీరలు పంపిణీ చేస్తున్నామని, ఏ ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించిన విరాళాలు ఇస్తూ, ఎన్నో విశిష్టమైన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, కటకం చలం, పచ్చారి నరసింహమూర్తి, బత్తిన వీరాంజనేయులు, చింతల దేవి కన్నారావు, పలక శెట్టి శ్రీను, తెనగటి రాంబాబు, కరణం కోటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్ ఎస్ సి 2025 ఫలితాల్లో జయభేరి మోగించిన :: ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు









రావి మౌనిక 581/600

పెండెం లలిత నాగేశ్వరి 577/600

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 23:**ఎస్.ఎస్.సి. మార్చి 2025 ఆత్రేయపురం మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు బాలురు 264, బాలికలు 301 మొత్తం 565 మంది విద్యార్థులు హాజరుకాగా, 224 బాలురు, 279 బాలికలు కలిపి 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 89% సాధించారని బుధవారం మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చ సాహెబ్ పత్రికా సమావేశంలో తెలిపారు.వీరిలో మండల ప్రథమ స్థానం 581/600 మార్కులతో రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ర్యాలి విద్యార్థిని మొదటి స్థానం 'రావి మౌనిక' (తండ్రి వర ప్రసాద్) , ,పెండెం లలిత నాగేశ్వరీ (తండ్రి శ్రీ సూర్య చంద్ర సత్యనారాయణ) 577 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లికి చెందిన సోమి జ్ఞాన సత్య శ్రీ (తండ్రి శ్రీనివాస్)575 మార్కులతో మండల త్రుతీయ స్థానం సాధించారని, అన్నారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపాలెం ఇద్దరు విద్యార్థినులు గుబ్బల కావ్య సాయి జానకి( తండ్రి శ్యామలారావు),%ఒ% సింగడాల రామ సంజన (తండ్రి ఏడుకొండలు) 573 మార్కులతో మండలంలో తదుపరి స్థానాల్లో నిలిచారని మండల విద్యాధికారులు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో 600 మార్కులకు 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది విద్యార్థులు ఉన్నారు. మండలంలో ఎస్.ఎస్.సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను, మండల పరిషత్ అధ్యక్షురాలు కుండా అన్నపూర్ణ, జెడ్.పి.టి.సి సభ్యులు బోనం సాయిబాబా, మండల అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి.రామన్, మండల తహసిల్దార్ టి. రాజేశ్వర రావు, మండల నాయకులు, సర్పంచులు విద్యార్థులను అభినందించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారి ఉత్తీర్ణతకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు.





## పది ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన యట్టం వెంకటరమ్మ

**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 23 :** బుధవారం విడుదలైన పదవతరగతి పరీక్షా ఫలితాల్లో కామరాజుపేట హైస్కూలు విద్యార్థిని యట్టం వెంకటరమ్మ 578 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.కాగా ఏపిఆర్ఎస్ భూపతిపాలెం పాఠశాల విద్యార్థి 573 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు.మండలంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 803 విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 681 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 691 మంది విద్యార్థులకుగాను 574 మంది ఉత్తీర్ణత సాధించగా ,112మంది ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు గాను 107 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 82 శాతంగా ఉంది.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓ1%ఉ%2, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై డి. రామ్ కూమార్



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రియల్ 23:**ప్రస్తుతం దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీతానగరం పోలీస్ సిబ్బంది మైక్ ప్రచారం చేశారు. మండలంలోని 23 గ్రామాల్లో ఆటోపై మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై డి. రామ్ కూమార్ మాట్లాడుతూ ఒంటరి మహిళలు, వృద్ధులు ఉన్న ఇళ్లపై నేరస్తుల దృష్టి పెట్టే అవకాశం ఉందని తెలిపారు. అపరిచిత వ్యక్తులు వచ్చినా, అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రయాణాల్లో సైతం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మీ వస్తువులు అపహరణకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

- పవర్ టిల్లర్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**రావులపాలెం పెన్ పవర్ ఏప్రియల్ 23:**అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం సబ్సిడీ పై అందిస్తున్న పవర్ టిల్లర్ లను రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామానికి చెందిన కల్వారి వీరభద్రం,పేరవరం గ్రామానికి రావిపాటి కాశీ విశ్వనాథం, ఆత్రేయపురం గ్రామానికి చెందిన ఇందుకూరి సూర్యనారాయణ రాజు, లకు సబ్సిడీ పై ఈ పవర్ టైలర్ లను అందించినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, కాయల జగన్నాధం, కాస సాగర్,సాధనల శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు , సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

- మండల ఏ.పి.ఓ.శ్రీనివాస్



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.23:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాలను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ,ఉప ముఖ్యమంత్రి,కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం మండల ఏ.పి.ఓ శ్రీనివాస్,మాట్లాడుతూ మండలంలోని,ఫీల్డ్ అసిస్టెంట్,లకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని,ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించవద్దని,అన్నారు.ఈ పథకాలు పొందినట్లయితే ప్రమాదవ శాత్తు ప్రమాదం జరిగినప్పుడు రెండు లక్షల రూపాయలు బీమా,పూర్తి అంగవైకల్యం కలిగినట్లయితే ఆ రెండు లక్షలు,పాక్షికంగా అంగవైకల్యం కు లక్ష రూపాయలు ఈ పథకం ద్వారా వస్తాయని,ఈ సంవత్సరానికి 20 రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించవలెను. 2.ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు మధ్యలో ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది.ఈ పథకానికి సంవత్సరానికి 436 రూపాయలు ఖాతాదారుని అకౌంట్ నుంచి ప్రతి సంవత్సరం రుసుము చెల్లించవలసి ఉంటుంది.ఉంటుంది.సాధారణంగా మృతి చెందితే రెండు లక్షల రూపాయలు వాహనాలు ద్వారా ప్రమాదం జరిగినట్లయితే 5 లక్షల రూపాయలు ప్రతి లబ్ధిదారులకు వర్తిస్తుంది.ఈ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,మండల ఏ.పి.వో శ్రీనివాస్, ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు.

# మంత్రి నిమ్మలకు సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు వినతిపత్రం

- సుబ్బారెడ్డి సాగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి పనులను పరిశీలించడానికి శంఖవరం మండలం అన్నవరం గ్రామం విచ్చేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, టిడిపి శ్రేణులు, ఆయకట్టు రైతులతో కలిసి సుబ్బారెడ్డి సాగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి నిమ్మలకి వివరిస్తూ ప్రత్తిపాడు మండలంలో గల సుబ్బారెడ్డి సాగర్ కాలువ గట్లు, ఎడమ మదుం గేటు, కుడి మదుం గేటు పనులకు మరమ్మత్తు పనులకు అవసరమయ్యే నిధులను విడుదల చేయవలసిందిగా కోరారు. త్వరగా మరమ్మత్తు పనులు ప్రారంభించకపోతే వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని అత్యవసర పనులను త్వరితగతిన ప్రారంభించవలసిందిగా కోరుతూ వినతిపత్రం అందించారు. మంత్రిని కలిసిన వారిలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ), ప్రత్తిపాడు, శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకటరావు, బద్ది రామారావు, పర్వత సురేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ తదితరులు ఉన్నారు.

## పది ఫలితాల్లో శ్రీ విజేత నూరు శాతం ఉత్తీర్ణత



**తాళ్లపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 23:** ఎస్ ఎస్ సి 2025 ఫలితాల్లో తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ తెలిపారు. ఎ.అమూల్య 533, పి సురేంద్ర నాయుడు 529, సి ఎచ్ సంజయ్ కుమార్ 522, ఎం హేమంత్ వర్ధన్ 519, వి వినోద్ 361, టి గణపతి 271 సాధించగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# శ్రమే అన్నింటికి మూలం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 23:** శ్రమే అన్నిటికి మూలం అని నారాయణ విద్యార్థులు మరోసారి చాటి చెప్పారని ప్రిన్సిపాల్ అనఫీ తెలిపారు, మంగళవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో తాడేపల్లిగూడెం రామారావు పేట నారాయణ స్కూల్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నారాయణ స్కూల్ విద్యార్థిని టి.షణ్ముఖ 595 మార్కులు సాధించి సత్తా చాటింది, మంచి మార్కులు సాధించిన షణ్ముఖను ఉపాధ్యాయులు అభినందించి, ఆమె తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. స్కూల్ ప్రాంగణంలో సక్సెస్ మీట్ ని ఘనంగా నిర్వహించారు, స్కూల్ ప్రిన్సిపాల్ అనఫీ మాట్లాడుతూ శ్రమయే అన్నిటికి మూలం అని శ్రమిస్తే ఎంత కఠినమైన పరీక్షలను ఎదుర్కోగలమని తెలిపారు, నారాయణ స్కూల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏజిఎం రామిరెడ్డి, ఆర్ఐ సురేష్, ప్రిన్సిపాల్ అనిఫీ, కోఆర్డినేటర్ కిరణ్, డీన్ సురేష్, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ వెంకట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సురేంద్ర రెడ్డి పుట్టినరోజుకు మజ్జిగ వితరణ....



**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 23:** బీజేపీ జిల్లా నాయకులు మల్లిడి సురేంద్ర రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనపర్తి మండలం రామవరం గ్రామంలో మజ్జిగ వితరణ కార్యక్రమం జరిగింది. ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ శివా రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మజ్జిగ వితరణ జరిగింది.
కొండపల్లి సురేష్, మల్లిడి సురేంద్ర రెడ్డి మిత్ర బృందం సుమారు 20 మంది "డైరీ ఫ్రెండ్స్ సర్కిల్" పేరిట ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా గత 10 రోజులుగా నిరంతరంగా మజ్జిగ వితరణ జరుగుతోంది. బుధవారం (పుట్టినరోజు సందర్భంగా) ప్రత్యేకంగా 200 లీటర్ల మజ్జిగను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో మిల్క్ డైరీ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు చురుకుగా పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మల్లిడి సురేంద్ర రెడ్డి కి పుట్టినరోజు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి లతోపాటు బిజెపి, తెలుగుదేశం, జనసేన నాయకులు, గ్రామస్థులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు

- మండలం ప్రథమ,తృతీయ స్థానాలతో ప్రభంజనం
- అభినందించిన కరస్పాండెంట్ వీరబాబు



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** మండలంలోని ఒమ్మంగిలో గ్రామంలో ఉన్న శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాండెంట్ సుంకర వీరబాబు తెలిపారు. ప్రత్తిపాడు మండలంలో ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచి విజయ కేతనం ఎగుర వేశామని పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల్ని, వారి తల్లి తల్లిదండ్రులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలని తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భారతి విద్యానికేతన్ నుండి 69 మంది పరీక్షలకి హాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పల్లాటి లాస్య మానస్విని 600 మార్కులు గాను 588 మార్కులు, గొర్ల దుర్గ వైష్ణవి 583 మార్కులు సాధించి మండలం ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచారని తెలియచేసారు. అలాగే 550 మార్కులు పైబడి 10 మంది, 500 మార్కులు పైబడి 35 మంది విద్యార్థులు సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు సాధారణ విద్యార్థుల నుండి అసాధారణ ఫలితాలు సాధించడానికి శ్రీ భారతి విద్యానికేతన్ కృషి చేస్తుందన్నారు. అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను శ్రీ భారతి విద్యానికేతన్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామిశెట్టి బుల్లిరామన్న, ఏవోలు సుంకర గంగబాబు, సూరిశెట్టి సత్యనారాయణ, చెవల రాము, రామకుర్తి నాగ చిన్నా, పెట్టుం మూర్తి, ఇందుకూరి అనురాధ, గాధం నీలవేణి, కంటా అనంత, వల్లు దుర్గాభవానీలతో పాటు పలువురు విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియచేశారు.

# మా అన్నవరం గ్రామాన్ని 41:15 కాంటూరులో చేర్చాలి.






- జిల్లా కలెక్టర్,కు సమస్యలపై వినతిపత్రం అందజేత

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.23 :** మండలంలోని అన్నవరం గ్రామస్తులు బుధవారం జిల్లా కలెక్టర్,ను చింతూరు ఐ.టి.డి.ఎ.ప్రాజెక్టు అధికారి,అపూర్వ
భరత్,ను కలసి మా అన్నవరం గ్రామాన్ని మొదటి ప్రాధాన్యత కాంటూరు 41.15 పోలవరం జాబితాలో కలపాలని,గ్రామస్తులు కోరారు.2009 లో అన్నవరం గ్రామంలో జరిగిన గ్రామ సభలో పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు లో మా భూములు మునిగిపోతాయని,మాకు తెలియ జేశారు. ఠి.ప నెం.ఎ/9/2009 లో భూములు మునిగిపోతాయని తెలియజేస్తూ మాకు నోటీసులు అందించారు.కొంతమంది భూములకు నష్టపరిహారం ఇచ్చారు.ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్,లో కేవలం వి.ఆర్.పురం,దర్మతాళ్లగూడెం, మొద్దులగూడెం,శ్రీరామగిరి 41.15 మీటర్ల కాంటూరు స్థాయి క్రింద మునిగిపోతాయని,పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం గోదావరి వరదల సమయంలో అన్నవరంలో మా భూములు,గృహాలు పైన 40 మీటర్ల నీటిమట్టం లో మునిగిపోయేవి.ప్రతీ సారి వరదల సమయం లో పడుతున్న కష్టాలను చూసిన మా గ్రామానికి ఆర్.అండ్. ఆర్.జాబితాలో చోటు దక్కలేదని,మా గ్రామాల కష్టాలను తొలగించడానికి భూమి రీ సర్వే చేయాలని,పోలవరం సర్వే 2004-05 సంవత్సరంలో జరిగింది.ఆ తర్వాత సర్వేలు చేయలేదు.జనాభా పెరుగుతూ గృహాలు కూడా పెరుగుతున్నాయి.గత 20 సంవత్సరాలుగా రికార్డుల్లో చేర్చలేదు.పోలవరం భాదిత ఆదివాసీ గిరిజనులకు వారసత్వముగా వచ్చిన భూములు,గృహాలు కోల్పోతున్నప్పటికీ రికార్డు లో వారి పేర్లు లేవు.రీ సర్వే చేసి బాదితులను చేర్చుకొని,భూమి లేదా బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని,ఆన్లైన్ లో లేని పట్టా భూములను ఆన్లైన్ లో నమోదు చేసి నష్టపరిహారం ఇవ్వాలని,20 సంవత్సరాల పై నుండి వ్యవసాయం సాగు చేస్తున్న రెవిన్యూ భూములకు సర్వే చేసే పట్టాలు ఇప్పించి పోలవరం నష్టపరిహారం ఇవ్వాలని,నిర్వాసితులకు పునరావాసం కల్పించి,ఇక్కడ నుండి తరలించిన,తర్వాత అక్కడ వివాహాలు అయిన వారికి కూడా గృహాలు కొరకు భూమి కేటాయించాలని,వారికి కూడా న్యాయం చేయాలని,సమస్య లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి బురక కన్నారావు,బురక మారయ్య,సోడి దినేషా,సోడి వెంకమ్మ, కొవ్వాసి వెంకమ్మ,ఉయిక నూతన,కొవ్వాసి పెదరాముడు, కుంజా చిన్న రాముడు,బురక దుర్గారావు,మడకం సుబ్బారావు, గ్రామస్తులు తదతరులు పాల్గొన్నారు.

## అనపర్తి మండల ఉత్తీర్ణత 94.06 శాతం...







**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 23:** అనపర్తి మండలంలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మొత్తం 556 మంది విద్యార్థులకు గాను 523 మంది విద్యార్థులు 94.06శాతం ఉత్తీర్ణత సాదించారు అనపర్తి ఎంఈఓ నల్లమిల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల పై ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మూడు పాఠశాలలు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని అన్నారు. ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 240 మందికి గాను 239 మంది విద్యార్థులు (99.58%) ఉత్తీర్ణత సాధించారని అనపర్తి మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల నుండి మండలంలో మొదటి మూడు స్థానాల్లో శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 592 మార్కులతో మొదటి స్థానం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కుతుకులూరు విద్యార్థి 587 మార్కులతో రెండవ స్థానం, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అనపర్తి విద్యార్థిని 584 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.
ప్రైవేట్ పాఠశాలల్లో మొదటి రెండు స్థానాల్లో జి.బి.ఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి 596 మార్కులతో మొదటి స్థానం, టి ఎ ఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి 592 మార్కులతో రెండవ స్థానం సాధించారని, ఆయన తెలిపారు.. మండలంలో విభిన్న ప్రతిభావంతులు అయిన 9 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలకు హాజరయ్యి 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు మూడు మరియు మిగిలిన పాఠశాలలు ఉత్తీర్ణత శాతం మండల విద్యాశాఖ అధికారులు 1%ఒ%2 అనపర్తి. 73 మందికి 73 మంది లక్ష్మీ నరసాపురం గురుకుల పాఠశాల విద్యార్థులు పాస్ అయ్యారని అన్నారు.

## రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి -మంత్రి సుభాష్





**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 23:** అన్ని దానాలకంటే రక్తదానం చాలా విలువైనదని,రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.బుధవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేసి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన ఎంపీడీవో రాంబాబును,ఎంఈఓ దేవిడ్లను, వివిధ శాఖల అధికారులను, రక్త దాతలను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని,కేవలం దానం చేయడమొక్కటే మార్గమని మంత్రి అన్నారు.రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని పేర్కొన్నారు.తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు. రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు, మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు.మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తల సేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని, వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందని గుర్తు చేశారు.రక్త సేకరణ కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్న రెడ్ క్రాస్ సంస్థ నిర్వాహకులను ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు,ఎంఈఓ డి.డేవిడ్ రాజు, పి.జాన్, వ్యవసాయ శాఖ అధికారి వి.అశోక్,ఏపీవో బి.వెంకటలక్ష్మి, మండల ఇంజనీరింగ్ అధికారి భవాని శంకర్,డాక్టర్ రామ్మోహన్ ప్రసాద్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రయ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు,యువకులు పాల్గొన్నారు.

# ఐదు బుధవారాల జగన్మోహిని కేశవ స్వామికి విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 23:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ సన్నిధిలో బుధవారం వేకువ జామున స్వామివారికి మేలుకొలుపు సేవ విశిష్ట పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు ఘనంగా నిర్వహించారు. ఐదు బుధవారాల జగన్మోహిని కేశవ స్వామి ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పైడిపర్రు గ్రామానికి చెందిన మాచేపల్లి ఉత్తమ శేష వెంకటర ఆదిత్య వర్ధన్, రమ్య దంపతులు స్వామి వారి అన్నదాన పథకానికి 10, 116రూ విరాళంగా ,చింతపల్లి గ్రామం చెందిన వేముల మందల గిరి సన్యాసిరాజు స్వామి వారి కి 5000రూ, విరాళం . వేముల మందల లచ్చరాజు, వెంకాయమ్మ దంపతులు , వేములమంద జానకి రాముడు,5111 రూ విరాళం అందించారు వీరిని ఆలయ వేద పండితులు వెంకట అవధాని, వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి దత్తు,స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.






# 585 మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల సుబ్బరాజు హై స్కూల్ విద్యార్థిని పూజిత

**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:23:**ఏలూరు జిల్లా చింతలపూడి
ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితలో పూజిత సాధించిన 585 మార్కులు అభినందనీయమని చింతలపూడి విద్యాశాఖ అధికారులు రామారావు, కిరణ్ తెలిపారు, చింతలపూడిలో సుబ్బరాజు ప్రభుత్వ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 585 మార్కులు సాధించిన పూజితని ఘనంగా సత్కరించారు,
ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చింతలపూడి మండలంలో ప్రభుత్వం పాఠశాలలో రికార్డు సాధించిందనీ తెలిపారు,
ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ బోధన వల్లన ఇది సాధ్యమైనట్లు తెలిపారు,
ఇదే పాఠశాలలో 8 మందికి ఐదు వందలు పైగా మార్కులు రావటం ఆనందగా ఉందని తెలిపారు,
చింతలపూడి ప్రభుత పాఠశాలలో గత సంవత్సరం 58శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సంవత్సరం 70 ఉత్తీర్ణత



సాధించినట్లు తెలిపారు,
దీనికి సహకరించిన చింతలపూడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అభినందించారు,
అనంతరం సుబ్బరాజ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణని ఉపాధ్యాయులను అభినందించారు.

## నీటి ఎద్దడి నివారణకు అత్యవసర పనులు చేపట్టండి



**కోరుకొండ, పెన్ పవర్, ఏఫ్రియల్ 23:** వేసవిలో నీటి అద్దెడు తలెత్తకుండా నీటి సరఫరా కోసం తక్షణ అవసరాన్ని తీర్చే పనులను మంజూరు చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. బుధవారం ఎమ్మెల్యే పంచాయతీరాజ్ కమిషనర్ను కలిసి 416.9 8 కోట్ల రూపాయల అంచనాలతో 138 పనులు చేపట్టడానికి డిపిఆర్ ను అందజేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 413.74 కిలోమీటర్ల పైపులైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని 89 ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, జిఎస్ఎల్ఆర్ లు, 84 బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రాధాన్యతలను బట్టి పనులు చేపట్టాలని కోరినట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు.

# ఉగ్ర దాడులు అమానుషం.

- తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలి.
- జమ్మూ కాశ్మీర్ ఘటన పై తోట ఖండన ..



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 23:**జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో తీవ్రవాదులు అమాయకులని పొట్టన పెట్టుకోవడం దారుణమని మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. ఈ దాడి ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 30 మంది పర్యాటకులు మృతి చెందరన్నారు.20 మంది గాయపడ్డారన్నారని పేర్కొన్నారు. వీరిలో నేపాల్, యు ఏ ఈ కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నారఎన్నారు. లష్కరే తోయిబాతో సంబంధాలున్న రెసిస్టెన్స్ ఫ్రంట్ టి ఆర్ ఎఫ్ ఉగ్రవాదులు ఈ దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ముగ్గురు-నలుగురు ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం అమానుషం గా పేర్కొన్నారు. దాడిలో పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఆసిఫ్ ఫౌజీతో పాటు సులేమాన్ షా, అబు తల్హా గుర్తించబడ్డారనీ పేర్కొన్నారు. ఈ దాడి శాంతి భగ్నం చేసే కుట్రగా తోట అభివర్ణించారు. బాధితులకు తక్షణ న్యాయం చేయాలని కోరారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# పవర్ టిల్లర్స్ పంపిణీ.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 23 :**సబ్సిడిపై అందిస్తున్న పవర్ టిల్లర్స్, రోటావేటర్స్, ట్రాక్టర్ ఉపకరణాలు, స్ప్రేయర్స్ వంటి యంత్రాలను మండపేట తహశ్శిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు బుధవారం రైతులకు పంపిణీ చేశారు. 25 పవర్ టిల్లర్ లు, 5 రోటావేటర్ లు, 10 ట్రాక్టర్ ఉపకరణాలు, 24 స్ప్రేయర్లు రైతులకు సబ్సిడిపై అందజేశారు. ఈ కార్యక్రమంలో మండపేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, జిల్లా బిజెపి కార్యదర్శి గోదవర్తి రామచంద్రరావు, ఎంపిపి వుండమట్ల వాసు, నల్లమిల్లివీర్రెడ్డి, పిల్లా తాతిలు, టౌన్ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు,నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# జన సేన కన్నీటి నివాళి.




## వేగుళ్ళ లీలా కృష్ణ ఆద్వర్యంలో.
## కొవ్వుతుల ర్యాలీ.
## పెహల్గాం మృతులకు నివాళి.
## దేశ ద్రోహులను ఏరివేత చేపట్టాలి.

**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 23:** జమ్మూ కాశ్మీర్ లోని పర్యాటక ప్రాంతం
పెహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులకి సంతాప సూచకంగా బుధవారం కొవ్వొతుల ర్యాలీ నిర్వహించారు . మండపేట కలువపువ్వు సెంటర్ వద్ద మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంబైలో 2008లో జరిగిన మారణహోమం తరువాత పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద ఘటన భారత్‌ను ఉలిక్కిపడేలా చేసిందన్నారు. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కావడానికి కాస్త ముందుగా నలుగురు సాయుధ ముష్కరులు 26 మంది టూరిస్టులను పహల్గాంలో పొట్టనపెట్టుకోవడం అమానుషమని పేర్కొన్నారు. ఈ మారణహోమానికి కారకులైన ముష్కరులను మట్టుపెట్టేందుకు భద్రత బలగాలు పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయన్నారు. వేలాది మంది సాయుధ పోలీసులు, భద్రతా సిబ్బంది జమ్మూకశ్మీర్‌ను జల్లెడ పడుతున్నారనీ పేర్కొన్నారు. ఇది భయంకరమైన, విషాదకరమైన ఉగ్రవాద దాడి గా పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమైన, దిగ్భ్రాంతికరమైన ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. మతం పేరుతో అమాయక ప్రజలను చంపడం చాలా దుర్మర్గమైన, అమానుషమైన చర్య అన్నారు. వేగుళ్ళ లీలా కృష్ణ మాట్లాడుతూ దేశ ద్రోహులను ఏరివేత చేపట్టాలన్నారు.పౌర సమాజంలో ఉగ్రవాదానికి చోటు లేదని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా మృుతుల కుటుంబాలకు సంతాపం తెలియజేయాలని పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అమానవీయమని అవేదన వ్యక్తం చేశారు.ఎంతమాత్రం సహించరాదని అన్నారు.
జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘోర ఉగ్రవాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచకంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు సంతాప దినాలను జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారన్నారు. ఉగ్రవాద దుశ్చర్యలతో ప్రాణాలు కోల్పోయిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇరువురి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం భరోసా నిలుస్తుందని చెప్పారు. భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని పేర్కొన్నారు. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రథం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.
ఈ కార్యక్రమం
లో జిల్లా గ్రంథాలయం మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ, మండపేట నియోజక వర్గ బిజెపి కన్వీనర్ కోటిపల్లి సాయి రామ్, కో కన్వీనర్ కంకటాల మురళీ కృష్ణ, టౌన్ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మైనార్టీ నాయకులు ఎండి అతవూరు రెహామాన్, ఎండి కరీం ఖాదారీ, కౌన్సిలర్
కాసిన కాశీ విశ్వనాథ్, జనసేనా టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, మండపేట మండల జన సేన అధ్యక్షులు కుంచె దుర్గా ప్రసాద్, రాయవరం జానసేనా అధ్యక్షులు వల్లూరి సత్య ప్రసాద్, జిల్లా జన సేన ప్రధాన కార్యదర్శి సారకుల అబ్బులు, జిల్లా జన సేన సంయుక్త కార్యదర్శి దాల పర్తి శ్రీనివాస్, చింతా శ్రీనివాస్, మామిడాల మనో కృష్ణ, గెడ్డపు కిరణ్, రామిసెట్టి రాజా , బొమ్మన సతీష్ కూటమి నాయకులు, బిజెపి, టిడిపి, జన సేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలలో దాడులు నిర్వహించిన ఎక్సైజ్ పోలీసు వారు



**చింతలపూడి, పెన్ పవర్,ఏప్రిల్ 23:**ఏలూరు జిల్లా చింతలపూడి
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీఈఓ) , ఏలూరు జిల్లా, ఏ .అవులయ్య వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్
స్టేషన్ పరిధి లో చింతలపూడి మండలం లోని నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడుల లో భూక్యా వాలు అను వ్యక్తి కి సంబంధించిన (60) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడమైనది
అలాగే కామవరపుకోట మండలం లోని పాత నాటు సారాయి కేసులలో నిందితురాలు గా ఉన్న వాకా సావిత్రి ను కామవరపుకోట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బి యన్ యస్ యస్ చట్టం ప్రకారం హాజరు పరచి,బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది
స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం లోనీ తలార్లపల్లి గ్రామము నుండి చాట్రాయి మండలం మంకోలు గ్రామము నాకు పోవు దారిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి తన %ఋూ ఘూ% మోపెడ్ %=వస్త్రుస చీశీ. ూ్రా 20ూజు% 5905 గల బండి పై పది లీటర్ల నాటు సారాయి తో వదిలిపెట్టి పరార్ అయినాడు , అంతట సదరు వ్యక్తి గురించి ఎవరు అని దర్యాప్తు జరుగుచున్నది,
ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్,మరియు సిబ్బంది పాల్గొన్నారు,
అలాగే ఈ రోజు ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు సి. ఐ.ఫణి కుమార్ గారు లింగపాలెం మండలం కె.గోకవరం గ్రామము లో సొంగ నగేష్ వద్ద నుండి నాలుగు లీటర్లు నాటు సారాయి మరియు సొంగ సుబ్బారావు వద్ద నుండి మూడు లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని వారిరువురు పై కేసు నమోదు చేయడమైనది.

## అంబులెన్స్ ను ప్రారంభించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**పోలవరం, పెన్ పవర్, ఏప్రిల్:23:**ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం
ఆదివాసీ ప్రాంతంలో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా కొత్త అంబులెన్స్ ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు
ఐ టీ డి ఏ - కె.ఆర్. పురం లో నేడు మంత్రి గారి పోలవరం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఐటిడిఎ పో రాములు నాయక్ మరియు డి యమ్ హెచ్ ఓ సురేష్ ఆధ్వర్యంలో కొత్తగా ఆరోగ్య సేవల కోరకు కొనుగోలు చేసిన అంబులెన్స్ ను పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు,
ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బురగం శ్రీనివాస్, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొటికలపూడిగోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జిల్లా కార్యదర్శి గెడ్డమనుగు రవి కుమార్,గోపాలాపురం జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు,చింతలపూడి జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, పోలవరం నియోజకవర్గం ఏడు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం, బీజేపీ మండల అధ్యక్షులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణవరంలో మహా అన్న సమారాధన.

- ఘనంగా లలితా సహస్రనామ పారాయణం.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్, 23:**మండలంలోని పాత కృష్ణవరం గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మంటలమ్మ అమ్మ వారి 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 3 వ రోజు అమ్మవారి ఆలయం వద్ద గ్రామ పెద్దలు, చిన్నలు సహకారంతో మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంటలమ్మ ఆలయం వద్ద జగ్గంపేట, ఏలేశ్వరం, లింగంపర్తి పోతులూరు గ్రామాలనుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి లలితా సహస్ర నామ పారాయణం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నసమారాధన కార్యక్రమానికి కృష్ణవరం గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడమే కాకుండా, తీర్ధ ప్రసాదములతో పాటు అమ్మవారి అన్న ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల జిల్లా టాపర్ గా కోదండరామ్ రెడ్డి...

- ఐఏఎస్ లక్ష్యంగా ముందుకెళతా...



**అనపర్తి పెన్ పవర్ ఏప్రిల్ 23:**ప్రభ్వుం బుధవారం ప్రకటించిన ప్రజవ తరగతి పరీక్షా పలితాలలో అనపర్తి బాలుర ఉన్న పాఠశాల విద్యార్థి సత్తి కోదండ రామ్ రెడ్డి జిల్లా టాపర్ నిలిచారు. జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చిన సమాచారం మేరకు అనపర్తి ఎమ్ఇఓ నల్లమిల్లి సత్తిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.
తూర్పుగోదావరి జిల్లా ఫలితాల ప్రకారం కోందడరామ్ రెడ్డిని పదవ తరగతి పరీక్షలలో అత్యదిక మార్కులు సాధించినట్లుగా
ప్రకటించారు. అనపర్తి గ్రామానికి చెందిన సత్తి హరిధనరెడ్డి,
శ్రీవాణి దంపతుల కుమారుడైన కోదండరామ్ రెడ్డి విలేఖరులో మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సహం, గురువుల భోదనా సహకారం వలనే ప్రభుత్వ పాఠశాలల విభాగంలో టాపర్ నిలవగలిగానన్నారు. తాను భవిష్యత్ లో సివిల్స్ లో ఐఏస్ సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానన్నారు.
టాపర్ గా నిలిచిన కోదండరామ్ రెడ్డిని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు
అభినందించారు.

## పదిలో మండల టాపర్ కలపర్తి సాయి



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఏప్రిల్ 23 :**పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్ గా జీలుగుమిల్లికి చెందిన కలపర్తి సాయి పవన్ కుమార్ 568 మార్కులు సాధించాడని ఎంఈఓ కే శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మండల వ్యాప్తంగా 354 మంది పరీక్షలకు హాజరు కాగా 192 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన తెలిపారు. ఈ పరీక్షలలో 54 శాతం మంది పాసయ్యారని తెలిపారు. కలపర్తి సాయి పవన్ కుమార్ రామన్నపాలెం గ్రామానికి చెందినవాడు. జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో చదివేవాడు. మండల టాపర్ గా రావడంతో హై స్కూల్ హెచ్ఎం చంద్రావతి, గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# రేషన్ బియ్యం పట్టివేత......



**పెన్ పవర్,అడ్డతీగల,ఏప్రియల్ 23:** అడ్డతీగలమ ఒడలందు పృలపాలెం గ్రామంలోమంగళవారం రాత్రి 9 - 10 గంటల మపెన్ద్వలో పక్క సమాచారంతో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉన్న 64 బస్తాలు రేషన్ బియ్యం నీ, అధికారులు నేరుగా పట్టుకున్నారని, బుధవారం ఉదయం రెవిన్యూ సిబ్బంది వచ్చి, గ్రామస్థుల నుండి సమాచారాన్ని సేకరించారు అని ఈ విషయంపై"ఆదివాసీ సంఘాల కూటమి" నాయకులు వెదుళ్ల .లచ్చిరెడ్డి స్పందించారు, తినటానికి తిండి లేక ఎంతో మంది పేదవారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, నెలకు ఇచ్చే బియ్యం సరిపోక దీనమైన స్థితిలో ఉంటున్నారని ,అలాంటి వారిని గుర్తించి కార్డుకి 5 కేజీల బియ్యం ఎక్కువ ఇవ్వాలని ఆయన కోరారు. రేషన్ బియ్యం కొన్న వ్యాపారులు లను విచారణ చేసి బియ్యం ఎవరి వద్ద నుండి కొనుగోలు చేశారో గుర్తించి, వారికి రేషన్ బియ్యం అవసరం లేనందున వారి రేషన్ కార్డులు తక్షణమే తొలగించాలని అధికారుల ను లచ్చిరెడ్డి కోరారు.

రేషన్ బియ్యన్ని అక్రమంగా కొనుగోలు చేస్తూ బయట ప్రాంతంలో ఎక్కువ ధరకు అమ్ముకుంటూ, అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను వెదుళ్ళ. లచ్చిరెడ్డి కోరారు.

## బిసి లకు ఏఎంసిచైర్మన్ పదవి ఇవ్వాలని లింగపాలెం మండల బి సి నాయకులు డిమాండ్



**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్:23:**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం గుండాలమ్మ దేవస్థానం దగ్గర మండల బీసీ సమైక్యవేదిక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య విషయం చింతలపూడి నియోజకవర్గ ఏఎంసీ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వాలని బీసీ నాయకులు డిమాండ్ అలాగే నామినేట్ పోస్టుల్లో లింగపాలెం మండల పార్టీ అధ్యక్ష పదవి,పన్నెండు గ్రామ పార్టీ అధ్యక్షులుగా బీసీలను కేటాయించాలని మండలంలోని బీసీ నాయకులు కోరుతున్నారు, ఈ కార్యక్రమానికి బీసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి చెన్ను శ్రీనివాస్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు సోంబాబు, పిల్లల శ్రీనివాస్ యాదవ్, పామర్తి వెంకటేశ్వరరావు, గజ్జ వెంకటేశ్వరరావు, నాయుడు మహేష్, పామర్తి సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మొదటి,ద్వితీయ స్థానాలలో పి.నాగలక్ష్మి,కె.పావని





**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.23 :**పదోవ తరగతి పరీక్ష ఫలితాల్లో రేఖపల్లి ప్రభుత్వ పాఠశాల కె.జి.బి.వి.విద్యార్థులు సత్తా చాటారు. మొదటి,ద్వితీయ స్థానాలలో మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పి.నాగలక్ష్మి,600/543 మార్కులు సాధించి మొదటి స్థానం ఏటపాక మండలం నందిగామ గ్రామానికి చెందిన కొంగ పావని 600/522 మార్కులు సాధించి,ద్వితీయ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా కె.జి.బి.వి.పాఠశాల ప్రిన్సిపాల్ వెంకమ్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం 77 శాతం ఉత్తీర్ణత తమ విద్యార్థులు సాధించారని,తెలిపారు.ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అధ్యాపకులు విద్యా బోధిస్తున్నారని,తమ కళాశాల విద్యార్థులు నిరూపించారని,పేద విద్యార్థులు ఈ స్థాయిలో రాణించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.రేఖపల్లి కె.జి.బి.వి.పాఠశాల ప్రిన్సిపాల్,వెంకమ్మ కు మండల ప్రజలు కృజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలలో అడ్డతీగలవిజేతలు వీరే....





**అడ్డతీగల,పెన్ పవర్,ఏప్రిల్ 23:** పదవ తరగతి ఉత్తీర్ణతలో అడ్డతీగలట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు యాట్ల.ప్రవీణ్ కుమార్ రెడ్డి 576 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు ఇదే పాఠశాలకు చెందిన బి. రామ్ చరణ్ 566 , తుంగమడుగు గ్రామానికి చెందిన కోటి.శివ సాయి 566 మార్కులతో ద్వితీయ స్థానం లో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డతీగల ఎం.తస్వీర్ 565 మార్కులతో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 97శాతం మొదట స్థానం సాధించగా, 69% తో జడ్పీ.హెచ్.ఎస్ రాయపల్లి చివర స్థానంలో నిలిచాయి.

మండలంలో పదవ తరగతి విద్యార్థులు 363 మంది పరీక్ష రాయి గా వారిలో 330 మంది విద్యార్థులు పాసైనారు 90.91%తో మండల ప్రగతి సాధించినది.

ఈ ఫలితాలలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేస్తున్నాను అ

నీ మండలం మొత్తానికి మంచి ఉత్తీర్ణత ను మండలానికి అందించిన ప్రధానోపాధ్యాయుల కు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాసరావు తెలిపారు.

# కృష్ణవరంలో పోలవరం ఎడమ కాలువ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్23:** మండలంలోని కృష్ణవరం గ్రామంలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పికెజీ 3 పనులను బుధవారం సాయంత్రం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ లతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అనంతరం పనులు జరుగుతున్న తీరును ఇంజనీర్లు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉదయం నుంచి ఏలేరు ఎడమ కాలవ పనులు పరిశీలిస్తున్నామని ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక టార్గెట్ పెట్టారని 2025 జూన్ నాటికి పోలవరం ఎడవకాల ద్వారా రైతులకు నీళ్లు అందించాలని సంకల్పంతో పనులు వేగవంతం చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా ఈరోజు ఇక్కడ కి రావడం జరిగిందన్నారు. సీనియర్ నాయకులు సీనియర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తాళ్లూరు లిఫ్ట్ ద్వారా రైతులకు నీరు అందించేందుకు సిమెంట్ పైపులను ఉపయోగించే వారని ఆ పైపులు పూర్తిగా పాడవడంతో 31 వేల ఎకరాల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అనేకసార్లు విన్నవించుకున్నారని వాటిని కూడా తొందర్లో పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పుష్కర చైర్మన్ అడబాల భాస్కరరావు సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఉటా నాని బాబు, అడపా భరత్, బొదిరెడ్ల సుబ్బారావు,జగ్గంపేట డిసి నీలం శ్రీను, కాట్రావులపల్లి డిసి కంటే రామారావు, అడబాల వెంకటేశ్వరరావు,మంగ రౌతు రాము, జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన కార్యదర్శులకు సన్మానం





**వై.రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 23:** మండలంలో ఇటీవల బదిలీ అయిన కార్యదర్శులకు బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో సిబ్బంది సన్మానించడం జరిగిందని ఎంపీడీఓ కే.బాపన్న దొర తెలిపారు.

మండలంలో ప్రతి పంచాయతీకి కార్యదర్శులు లేకపోయినా ఎంతో కష్టపడి సేవలందించారని బదిలీపై వెళ్లిన కార్యదర్శులను ఉద్దేశించి పలువురు మాట్లాడారు. పి.ఎర్రగొండ నుండి పి.లోవరాజు, యార్లగడ్డ నుండి భార్గవ్ రామ్ చరణ్, కే ఎర్రగొండ నుండి సుభాషిని, చింతలపూడి నుండి రాంబాబు, దార గడ్డ నుండి శ్రీనివాస్, కానివాడ నుండి సూరిబాబు బదిలీపై వెళ్లారన్నారు.బుధవారం మండల పరిషత్ మీటింగ్ హాల్లో కార్యదర్శులను పూలదండలతో శాలువా లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవో ( పి ఆర్%డ% ఆర్.డి ) శివకుమార్, ఎంపీపీ ఆనంద్ రావు, జడ్పిటిసి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రిక మాధవి జిల్లా టాపర్ గా నిలిచింది







- జిల్లా టాపర్ మాధవి ని సన్మానించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- విక్టోరియా మాంటిసోరి హై స్కూల్ విద్యార్థి జిల్లా టాపర్

**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 23.**సరస్వతీ పుత్రిక గిరిజన ప్రాంతంలోని అల్లూరి జిల్లా కూనవరం మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విక్టోరియా మాంటిసోరి హైస్కూల్ విద్యార్థి 600 మార్కులకు 590 మార్కులతో జిల్లా టాపర్ గా అరవ మాధవి నిలిచింది.జిల్లా టాపర్ గా నిలవడంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కార్తీక్ చింతూరు ఐటీడీఏ కార్యాలయం నందు దుస్సాలువాతో సన్మానించారు.ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి తోటి వారికి సహాయపడాలని సూచించారు.మండలంలోని విజయ సాధన హై స్కూల్ విద్యార్థిని పి హర్షిత 558 మార్కులతో ద్వితీయ స్థానం,మాంటిస్సోరి హై స్కూల్ పి ఫ్రేమ్ చందు 546 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ కూనవరం విద్యార్థి ఏసు పాక వరుణ్ 532 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. (కేజీబీవీ)కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు 39 మంది బాలికలకు 17 మంది ఉత్తీర్ణత సాధించగా 22 మంది ఉత్తీర్ణత సాధించలేకపోయారు. ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ 90 మంది విద్యార్థులకు 54 మంది విజయం సాధించగా 36 మంది విజయం సాధించలేకపోయారు.జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ కూనవరం నందు విద్యార్థిని,విద్యార్థులు 28 మందికి బాలికలు ఆరుగురు,బాలురు ఆరుగురు ఉత్తీర్ణత సాధించగా బాలికలు12 మంది,బాలురు నలుగురు ఫెయిల్ అయ్యారు.జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ మర్రిగూడెం విద్యార్థిని,విద్యార్థులు 39 మందికి బాలికలు ఇద్దరు,బాలురు నలుగురు ఉత్తీర్ణత సాధించగా బాలికలు 10 మంది బాలురు 23 మంది ఫెయిల్ అయ్యారు.ఆశ్రమ బాలికల హైస్కూల్ నరసింగ పేట నందు 73 మంది బాలికలకు 56 మంది ఉత్తీర్ణత సాధించగా 17 మంది ఫెయిల్ అయ్యారు.ఆశ్రమ బాలుర హై స్కూల్ రేపాక నందు బాలురు 30 మందికి 17 మంది ఉత్తీర్ణత సాధించారు.13 మంది ఫెయిల్ అయ్యారు.విజయ సాధన హై స్కూల్ నందు 23 మంది విద్యార్థిని, విద్యార్థులకు బాలికలు10 మంది,బాలురు 11 మంది ఉత్తీర్ణత సాధించగా ఇద్దరు ఫెయిల్ అయ్యారు.విక్టోరియా మాంటిసోరి హై స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు 22 మందికి బాలికలు ఆరుగురు, బాలురు 9 మంది ఉత్తీర్ణత సాధించగా ఏడుగురు ఫెయిల్ అయ్యారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం: సీడీపీఓ ఇందిర

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు



**పెనుమంట్ర(పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -23 :** పిల్లలు, గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంత అవసరమని ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్. ఇందిర అన్నారు

ఏడవ పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం ముగింపు వేడుకలు పెనుమదం పంచాయతీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు సిడిపిఓ ఇందిర మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ కమ్యూనిటీలో టెలివిజన్ మొబైల్ ఫోన్లు మొదలైన వాటితో గడిపే సమయాన్ని తగ్గించడం, సమయాన్ని బహిరంగ ఆటలు గురించి కుటుంబ ఆధారిత కార్యక్రమాలతో గడపడం పై అవగాహన కల్పించారు.కుటుంబం మొత్తం కలిసి భోజనం చేయడంపై ప్రాముఖ్యత వివరించారు.భోజన సమయంలో తీసుకున్న ఆహార పదార్థాల పోషకాలపై వివరించారు. 15 రోజుల నుండి జరుగుతున్న ఈ పక్షోత్సవంలో అంశములన్ని వివరంగా తెలియజేశారు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెనుమదం గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్, దేవరపు దొరబాబు, కడలి ఆంజనేయులు, గెద్దాడ రాంబాబు, అంగన్వాడి సూపర్వైజర్ ఎం ఎం పద్మావతి అంగన్వాడీ టీచర్స్ హెల్త్ స్టాఫ్ సచివాలయం స్టాఫ్ గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఉగ్ర మూకలకు తగిన బుద్ధి చెప్పాలి...

బిజెపి నేత శివరామ కృష్ణంరాజు..




**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 23:** కాశ్మీర్ లోయలో మినీ స్విట్జర్లాండ్ గా పిలవబడే పెహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పులను నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో బిజెపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బిజెపి నేత శివరామకృష్ణం రాజు మాట్లాడుతూ నిరాయుదులుగా పర్యాటక కేంద్రాలకు వచ్చిన పర్యటకులను ఉగ్రవాదులు నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపడం ఏహియమైన చర్యగా అభివర్ణించారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఇప్పటికే ప్రధాన మంత్రి మోడీ హెూం మంత్రి అమిత్ షా లు చర్యలు ప్రారంభించారన్నారు. జరిగిన నష్టానికి అంతకు అంత ఉగ్రవాద సంస్థలు అనుభవించి తీరుతాయని పేర్కొన్నారు. కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలకు రాజకీయాలు అతీతంగా ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరాగం కాకుండా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ రోడ్ లోని గాంధీ బొమ్మ నుంచి కెనాల్ రోడ్డు లోని దేవి చౌక్ వరకు కొవ్వుతులు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉగ్రవాద సంస్థలకు వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో మండలం టాపర్ చరణ్ దీప్తి..పలువురు అభినందనలు

- సత్తా చాటిన పదోతరగతి విద్యార్థులు
- కాజులూరు జెడ్పీ హైస్కూల్ 87 శాతం ఉత్తీర్ణత





**కాజులూరు,పెన్ పవర్, ఏప్రిల్ 23:** మండల పరిధిలోని తణుకువాడ జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని వాసం శెట్టి చరణ్ దీప్తి 585/600 మార్కులు సాధించి పదోతరగతి ఫలితాల్లో మండల్ టాపర్ తన సత్తా చాటింది.దీప్తి తండ్రి వాసం శెట్టి సుబ్రహ్మణ్యం తణుకువాడ గ్రామంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ పనిచేశారు.తల్లి శ్రీదేవి వ్యవసాయ కూలీ,తల్లిదండ్రులు ఇద్దరు వ్యవసాయ పనులు చేస్తూ తమ పిల్లలను చదివిస్తున్నారు. బుధవారం పదోతరగతి ఫలితాలు విడుదల కావడం,తమ కుమార్తె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుని అత్యధిక మార్కులు తెచ్చుకుని మండల స్థాయిలో నిలవడంతో వారి ఆనందానికి హద్దులు లేవు.తమ కూతురు ఘనం విజయం సాధించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ నరాల సుబ్బరాజు మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన చరణ్ దీప్తి స్కూల్ టాపర్ గానే కాక, కాజులూరు మండల టాపర్ గా నిలిచి, తల్లిదండ్రులకు,గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం గర్వకారణం అని దీప్తిని అభినందించారు.నీ విజయం గ్రామంలోని ఎందరో విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలని సర్పంచ్ ఆకాంక్షించారు.తణుకువా స్కూల్ సెకండ్, థర్డ్ స్థాలు సాధించిన గీసాల లీలా శ్రావ్య 503/600, కుక్కల నాగ బిందు 484/600 మార్కులు సాధించిన వారిని కూడా సర్పంచ్, గ్రామస్తులు, ఉపాధ్యా యులు అభినందించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు విద్యార్థుల 2025 పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయభేరి మోగించారని స్కూల్ హెచ్ ఎం పంపన కృష్ణ మూర్తి అన్నారు.143 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 87 శాతం ఫలితంతో 124 మంది ఉత్తీర్ణులైనారని తెలియజేశారు.582 మార్కులతో వాసిరెడ్డి రామలక్ష్మి పాఠశాల ప్రథమ స్థానం, 568 మార్కులతో మామిడాడ శిరీష ద్వితీయ స్థానం,557మార్కులతో మెరేటి శివ సాయిలక్ష్మి తృతీయ స్థానం,సాధించారు. 553మార్కులతోపంపన శ్రీ రామ్ 4వ స్థానం సాధించార తెలిపారు.మొత్తం 500 మార్కులు దాటి 27 మంది విజయం సాధించారని తెలియజేశారు.పాఠశాలలో గల కవల విద్యార్థినిలు రేష్మ, రేణుకలు మార్కులు కూడా ఒకేవిధంగా 538 మార్కులు సాధించడం కొసమెరుపు.అత్యధిక మార్కులు సాధించిన వారిని, ఉత్తీర్ణులైన మొత్తం విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్,జాన్ లు,సీనియర్ ఉపాధ్యాయు లు కె.వి.వి.సత్యనారాయణ,చింతా నారా యణ మూర్తి,జి.సునీలాదేవి,స్టాఫ్ సెక్రటరీ కె.హరినాథ్, షేక్ వలీ భాషా,ఎస్.రాజ రాజేశ్వరి తదితరులు అభినందించారు.ద

# ప్రధానమంత్రి సురక్ష భీమాను సద్వినియం చేసుకోవాలి. నాగమహేశ్వరరావు




**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23.** ఉపాధి హామీ కూలీలు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ నాగమహేశ్వరరావు అన్నారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పను లను మహేశ్వరరావు బుధవారం పరిశీలించారు. గోపాలపురం గ్రామంలో బోధ నరసింహారెడ్డి పొలంలో జరుగుతున్న పారంపండ్ నర్సరీ పనులను అలాగే భీముడు గ్రామంలో నిర్మించిన పశువుల నీటి తొట్టి నిర్మాణం పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ సమావేశంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ తమ తమ గ్రామాల్లో కూలీలతో ఎక్కువ పనులు చేయించాలని పని దినాలను కల్పించాలని ఆదేశించారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఉపాధి హామీ కూలి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంప ,చింతూరు డివిజన్లో పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు

- 67 శాతం ఉత్తీర్ణత
- ఏజెన్సీ డీఈఓ మల్లేశ్వరరావు



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 23:** రంపచోడవరం, చింతూరు డివిజన్లో 4788 పదవ తరగతి పరీక్షాలో పాస్ అవ్వడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజన్లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 6730 పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 4788 మంది బాల బాలికలు పదో తరగతి పరీక్షలో పాస్ అవ్వడం జరిగిందని తెలిపారు. అడ్డతీగల మండలంలోని 363 మంది బాల బాలికలు పరీక్షకు హాజరు కాగా 330 మంది పాసైనారుని 91 శాతం, దేవీపట్నం మండలంలోని 158 మంది విద్యార్థుల పరీక్షకు హాజరుకాగా 61 మంది విద్యార్థులు పాస్ అయినారు 39 శాతం, గంగవరం మండలంలోని 279 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 186 మంది విద్యార్థులు పాసైనారు 67%, రంపచోడవరం మండలంలోని 791 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 66 మంది విద్యార్థులు పాసైనరని 77%, మారేడుమిల్లి మండలంలోని 346 మంది విద్యార్థుల పరీక్షకు హాజరు కాగా 240 మంది విద్యార్థులు పాసైనరని 69%, రాజవొమ్మంగి మండలంలో 458 మంది విద్యార్థుల పరీక్షకు హాజరుకాగా 42 మంది పాసైనారని 92%, వై.రామవరం మండలంలోని 281 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 210 మంది విద్యార్థులు పాసైనారని 75%, అదేవిధంగా రంపచోడవరం ఏజెన్సీ ఏడు మండలాల్లో 2676 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 2056 మంది విద్యార్థులు పాస్ అవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా చింతూరు డివిజన్లోని చింతూరు మండలంలో 51 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 213 మంది విద్యార్థులు పాసైనారని 42 శాతం, వీఆర్పురం మండలంలోని 255 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 104 మంది విద్యార్థులు పాసైనరని 41 శాతం, కూనవరం మండలంలోని 344 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 198 మంది విద్యార్థులు ప్రాసైనరని 58 శాతం, నెల్లిపాక మండలంలోని 268 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 161 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో పాస్ అవడం జరిగిందని 60 శాతం, అదేవిధంగా మొత్తం చింతూరు డివిజన్లో 1378 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరు కాగా 676 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష లలో పాస్ అవడం జరిగిందని 49% పాస్ అవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం, చింతూరు డివిజన్లో 4054 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా ఇందులో 2732 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షాలలో పాస్ అవ్వడం జరిగిందని తెలిపారు. మొత్తం 67% పాస్ అవ్వడం జరిగిందని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు తెలిపారు.

# ఉగ్రవాద చర్యలకు నిరసనగా బిజెపి ధర్నా





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :** జమ్మూ కాశ్మీర్లో పహల్ గావ్ లోయలో మంగళవారం నాడు జరిగిన ఉగ్రవాద దాడులకు వ్యతిరేకంగా కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర బిజెపి కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హిందువులపై ముష్కరులు చేసిన దాడిని ఖండించారు. దేశంలో ఉగ్రవాదం నశించాలని అలాగే ఉగ్రవాద సంస్థలకు అండగా ఉన్న వారికి వెంటనే బుద్ధి చెప్పాలని తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పితాని లీల జోనల్ ఇంచార్జ్ అనపర్తి వెంకటేష్, బిజెపి నాయకులు పెండెం సత్యనారాయణ, బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం పి వెంకటాపురం గ్రామంలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఫలితాలు సాధించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ. సుశీల మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలో పి. వెంకటాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో విద్యార్థులు శీలి ప్రైజి 572 మొదటి స్థానంలోనూ అలాగే శీలి సుచిత్ర 567తృతీయ స్థానంలోనూ ఉన్నారని మా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఘనత తీసుకొచ్చినందుకు వీరికి శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని, అలాగే తమ సహచర ఉపాధ్యాయ సిబ్బందికి పాఠశాల ఇతర సిబ్బందికి తల్లి తండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు . విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రతి సంవత్సరం తమ పాఠశాలకు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కూటమి ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని అలాగే ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, గతంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా పాఠశాలను పర్యటించి మెరుగైన సదుపాయాలు కల్పించారని అందుకు అయన కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం,సానాలకు కృతజ్ఞతలు తెలిపిన పాస్టర్లు




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :** క్రైస్తవ సోదరులు పవిత్రంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాల సమయంలో ప్రభుత్వం పాస్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని ఏడు నెలల కాలానికి సంబంధించిన 35 వేల రూపాయలు చొప్పున వారి అకౌంట్లో జమ చేయడం కోసం కృషిచేసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కి శాసన మండల సభ్యులు పేరాబత్తుల రాజశేఖరంకి వారు అడిగిన వెంటనే సహృదయ భావంతో జీవో విడుదల చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేటట్లుగా ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంత్రి లోకేష్ బాబుకి దాదాపు 100 మంది పాస్టర్లు కాకినాడ జిల్లా అధ్యక్షులు మోస అబ్రహం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కోప్పవరం జంక్షన్ వద్ద గల క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు ప్రసంగిస్తూ పేద పాస్టర్లు చాలామంది ఉన్నారు ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తమకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడ్డాయి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా శాసన మండల సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, క్యాంపు కార్యాలయం మేకా లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన జిల్లా పరిషత్ పాఠశాలవిద్యార్థులు

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23.**
ఈ ఏడాది జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మండలంలోని రాజం పాలెం పాఠశాల కు చెందిన 144 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 118 మంది ఉత్తీర్ణులై 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 133 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 87 మంది ఉత్తీర్ణులై 65% ఉత్తీర్ణత సాధించారు అన్నారు. అలాగే వదలకుండా జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన 36 మంది పరీక్షలు వ్రాయిగా 26 మంది ఉత్తీర్ణులై 64 శాతం ఉత్తీర్ణత సాధించారు. చిట్యాల పాఠశాల నుండి 56 మంది వ్రాయిగా 39 మంది 69.64 సాధించారు. హుకుంపేట కు చెందిన 22 మంది ఉత్తీర్ణులై 63.06 సాధించారు. కొవ్వూరుపాడు నుండి 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 48 మంది ఉత్తీర్ణులై చెప్పరా 80 శాతం సాధించారు. జగన్నాధపురం నుండి 41 రాయగా 25 ఉత్తీర్ణులై 61 శాతము సాధించారు. రేగులకుంట నుండి 29 మంది పరీక్షలకు హాజరు కాగా 20 మంది ఉత్తీర్ణులై 68. 96 ఉత్తీర్ణత సాధించారు. గోపాలపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం నుండి 79 మంది పరీక్షలు రాయిగా 76 మంది ఉత్తీర్ణులై 96.20 సాధించారు. భీమోలు పాఠశాల నుండి 24 మంది పరీక్షలు వ్రాయగా 18 మంది ఉత్తీర్ణులై75 శాతం సాధించారు.అలాగే బిసి గురుకులం నుండి 32 మంది పరీక్షలు కు హాజరు కాక 31 మంది ఉత్తీర్ణులై 96.87 ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# ఉగ్రవాదుల దాడిని ఖండించి, నివాళు లు అర్పించిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :**కాకినాడ రూరల్ వలసపాకల గంగరాజు నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశం లో నిన్నటి రోజున కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతం లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి హతమార్చడాన్ని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తీవ్రంగా ఖండిచారు. ఉగ్ర మూకలు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడడం తనను ఎంతగానో కలచివేసింది అని అన్నారు. అమాయకులైన పర్యాటకులపై దాడి చేయడం పిరికిపందల చర్య అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులతో కలిసి మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## మే 2 నుండి రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలు

**కాకినాడ, పెన్ పవర్ ఏప్రిల్ 23:** వచ్చే నెల 2వ తేదీ నుంచి కాకినాడలోని సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్ తీరంలో రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీల నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు సంబంధించి కాకినాడలోని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ)తన కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వెల్లడించారు. మే 2వ తేదీ నుంచి 4 వరకు జరిగే ఈ ఆటల పోటీలకు 13 పురుష, 13 మహిళల జట్టులతో కలిపి మొత్తం 26 జట్లు హాజరవుతాయన్నారు. సుమారు 45 మ్యాచులు జరిగే ఈ పోటీల్లో 208 మంది వరకు క్రీడాకారులు తోపాటు మొత్తం 400 మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జాతీయ స్థాయిలో ఎంపికకు అవకాశం ఉంటుందని నానాజీ చెప్పారు తమ కూటమి ప్రభుత్వంలో క్రీడాకారుల రిజర్వేషన్ రెండు నుంచి మూడు శాతం పెంచిందని తెలిపారు. గెలుపొందిన విజేతకు 10 లక్షల వరకు మొదటి బహుమతి ఉంటుందన్నారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరవుతారని నానాజీ తెలిపారు. రాష్ట్రస్థాయి ఈ పోటీలకు కాకినాడ బీచ్లో ఆడడం ఆనందకరమన్నారు.

ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జీ వెంకటరెడ్డి, నాయకులు పెంకే శ్రీనివాస బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలలో జిల్లాలో 82.24 శాతం ఉత్తీర్ణత

- రాష్ట్రవ్యాప్తంగా కాకినాడ జిల్లాకు 15వ స్థానం
- డీఈఓ రమేష్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో కాకినాడ జిల్లా 82.204% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 15 స్థానం లభించిందని కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ పేర్కొన్నారు. ఈ ఫలితాలు తనకు సంతృప్తి ఇచ్చాయని పదవ తరగతి ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం డీఈవో తన ఛాంబర్లో విలేకరులతో సమావేశం నిర్వహించి పదో తరగతి పరీక్ష ఫలితాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో కాకినాడ జిల్లా 15వ స్థానంలో దక్కడం కొంత బాధాకరమైన ఫలితాలు మాత్రం వస్తాయనిచ్చారని చెప్పారు. ఈ పరీక్షలకు బాలురు 13వేల 708 బాలికలు 13వేల 660 మందితో మొత్తం 27 వేల 368 మంది హాజరయ్యారన్నారు. వారిలో బాలురు 10వేల మంది 850 మంది బాలికలు 11వేల 658 మందితో మొత్తం 22వేల 508 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బాలురలో 79.15 బాలికల్లో 85.34తో మొత్తం 82.24శాతం ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు దిగులు పడవద్దని వారికి మరో అవకాశం ఉందని అందువల్ల పట్టుదలతో చదవాలని డీఈవో సూచించారు. ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ వి రాజశేఖర్,డిసిఇబి కార్యదర్శి ఎం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# పదిలో భాష్యం విద్యార్థిని నేహాంజనికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :** కాకినాడలోని భాష్యం స్కూల్ పదో తరగతి విద్యార్థిని యాళ్ల నేహాంజనికి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్లో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా భాష్యం కాకినాడ శాంతినగర్ శాఖ ప్రిన్సిపల్ వల్లూరి గోవిందరాజు బుధవారం ఈ విషయాన్ని తన స్కూల్లో విలేకరులకు వివరించి సంబరాలు నిర్వహించారు. అలాగే సామర్లకోటకు చెందిన లక్ష్మీ సాయి హర్షిత 600 మార్కులు గాను 596, లక్ష్మీప్రసన్న 600కి 595, మహి శ్రీ వైష్ణవి 600కి 592, డి భువన 600కి 592, బీడీ ప్రసన్న 600కి 592, రాకేష్ 600కి 591 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఇంకా అనేకమంది విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడం పట్ల గోవిందరాజు హర్షం వ్యక్తం చేశారు.తాను ఐటిఐలో చేరి ఐఏఎస్ సాధించటమే లక్ష్యంగా చదువుతానని స్నేహాంజని మీడియాకు తెలిపింది.అనంతరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు.ఇంతటి ఉత్తీర్ణ సాధించిన పట్ల ఉపాధ్యాయులను, సిబ్బందిని గోవిందరాజు అభినందించారు.

# ఉగ్రవాదదాడిలో మరణించిన వారికి అశ్రు నివాళి అర్పించిన ఆదిత్య విద్యాసంస్థలు

- ఉగ్రవాదుల చర్యలకు నిరసన తెలిపిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం,కాకినాడ ఐ డి ఏ సంయుక్త ఆధ్వర్యంలో పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరులకు నివాళులు అర్పించినట్లు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. 2019 తర్వాత లోయలో పౌరులపై లక్ష్యంగా పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది.మంగళవారం మధ్యాహ్నం జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఎగువ ప్రాంతాలలోని బైసారన్ గడ్డి మైదానాల్లో పౌరులపై జరిగిన అత్యంత ప్రాణాంతక దాడుల్లో ఇద్దరు విదేశీ పర్యాటకులతో సహా 28 మందిని ఉగ్రవాదుల బృందం చంపింది. ఉగ్రవాదముష్కరుల దాడిలో వీరమరణం పొందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆదిత్య డిగ్రీ కళాశాలలో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి జరిగిన ఇలాంటి దాడులు మంచివి కాదని అన్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని అన్నారు. మృతల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అన్నారు.
అనంతరం కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ బైసరన్ ప్రాంతంలో సుమారు 28 మంది పర్యటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి చాలా హేయమైన చర్య అని, పర్యాటకులను దారుణంగా హతమార్చిన సంఘటన సభ్య సమాజానికి సిగ్గు చేటని అన్నారు. ఉగ్రవాదులు చేసిన ధోరణి యావత్ దేశం ఖండిచాల్సిన విషయం అని డా అడ్డాల అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం అవ్వకుండా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాం అని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు.
తదుపరి ఉగ్రవాదం నశించాలి అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.ఉగ్రవాదదాడిలో మరణించిన వారికి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి ఈ సందర్భంగా అశ్రు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రజా దర్బార్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :** ప్రతి బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం ఎంపీ గారి కోప్పవరం క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు తమ తమ దరఖాస్తుతో వచ్చి దాదాపు 25 అర్జీలు సమర్పించారు. అందులో ఐదు (5) అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించారు. మిగిలిన అర్జీలకు న్యాయపరమైన పరిష్కారం త్వరలో సంబంధిత నాయకులు అధికారుల దృష్టిలో పెట్టి పరిష్కారించే విధంగా చర్యలు తీసుకుంటాము అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం,నులుకుర్తి వేంకటేశ్వరరావు,మేకా లక్ష్మణమూర్తి,చింతపల్లి అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలలో ఆదిత్య విద్యార్థుల విజయకేతనం





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 23 :** రాష్ట్రవ్యాప్తంగా బుధవారం పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలైన తరుణంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదిత్య పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. తమ పిల్లలు ఘనవిజయం సాధించడానికి తగిన తర్ఫీదును అందించిన ఉపాధ్యాయ సిబ్బందికి, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెల్పుకోవడానికి సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులు తమ పిల్లలతో కలసి వచ్చారు. రికార్డు స్థాయిలో అత్యధికంగా 596 మార్కులను సాధించిన ఎ.వి.వి సత్యసూర్య తేజ, బన్వాత్ మహిత్ నాయక్ తల్లిదండ్రుల యొక్క ఆనందానికి అవధులు లేవు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు అత్యధిక మార్కులు, అధిక ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందని అందుకు ఆదిత్య ప్రత్యేక ప్రణాళిక ఎంతగానో తోడ్పడిందని అన్నారు.
ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ నల్లమిల్లి శృతిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలల్లో చదువుతున్న 53 మంది విద్యార్థులు 590పైగా మార్కులు సాధించారన్నారు. అలాగే 465 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు పొందారన్నారు. ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే అత్యుత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమైందని అన్నారు.ఈ సందర్భంగా భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారి ఆశయం నెరవేరాలని అభిలషిస్తూ వారిని ఇతర విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు.

# మండల టాపర్ గా డొక్కా సుమిత్రాదేవి



**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో యార్లగడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని డొక్కా సుమిత్రా దేవి మండల టాపర్ గా నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ఝాన్సీ రాణి తెలిపారు.
తమ పాఠశాల నుండి 43 మంది పరీక్షలకు హాజరు కాగా 41 మంది పాసయ్యారు అన్నారు. 95 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. 600 మార్కులకు గాను 536 డొక్కా సుమిత్ర దేవి సాధించిందని తెలిపారు. 532 మార్కులతో రోలుపల్లి శిరీష రెడ్డి ద్వితీయ స్థానం, 510 మార్కులతో విండెల కళ్యాణి తృతీయ స్థానం సాధించారన్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారని తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ఫ్రాన్సిస్



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23.** ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షల్లో రాజంపాలెం ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదివిన విద్యార్థి టి. ఫ్రాన్సిస్ 580 మార్కులు సాధించాడు.
అలాగే కె. అనంతలక్ష్మి 570 కైవాసం చేసుకున్నది. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ ను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు డి. సంపూర్ణ విజయం, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ముందు ముందు ఉన్నత చదువులు చదివి మరింత అభివృద్ధి సాధించాలని ఆశీర్వదించారు.

# ఉగ్రవాదుల దాడి అమానుషం. - సువర్ణ రాజు

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23.**
కాశ్మీర్ లోని బైరసన్ ప్రాంతంలో భారత పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషమని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ దేవరపల్లి బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. దేవరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కాట్నం గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి సువర్ణ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి చెందిన కొంతమంది పర్యాటకులు ను ఉగ్రవాదులు పట్టుకొని 208 మందిని అత్యంత దారుణంగా హతమార్చారన్నారు. ఈ సంఘటనను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దుర్గాప్రసాద్, సాంబ శీను, అని శెట్టి శ్రీనివాసరావు, పోసిన వెంకటరత్నం నాయుడు, మాధవరపు వెంకటేశ్వరరావు, దాసరి శేషు, పోతుల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# వలస ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ మంచినీటి సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

సిపిఎం పార్టీ



**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 23:** వలస ఆదివాసి గ్రామాలు దాదాపు 30, 40 సంవత్సరాల నుండి గ్రామాలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు.
కనీస సౌకర్యాలు మంచినీటి విద్యుత్ సోలార్లు రోడ్డు పిల్లలు చదువుకోవడానికి స్కూల్ బిల్డింగులు అంగన్వాడీలు బిల్డింగులు ఇలా అనేక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వలస ఆదివాసులు భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, సోయం చిన్నబాబు లు, మాట్లాడుతూ వలస ఆదివాసి సమస్యలు పరిష్కరించాలి అని, ప్రభుత్వం మారుతున్న కూడా వాళ్ళ బ్రతుకులు మాత్రం మారడం లేదు వాళ్ల గ్రామాల్లో సరైన సౌకర్యాలు విద్యుత్, మంచినీళ్లు, రోడ్లు సోలార్లు, స్కూల్ బిల్డింగులు, అంగన్వాడి బిల్డింగులు, చదువుకుంటున్న విద్యార్థులకు కులం సర్టిఫికెట్లు, ఇలా అనేక సమస్యలు ఉన్నాయి ఆ సమస్యలు అన్ని కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి అని అన్నారు. వలస ఆదివాసి గ్రామాలు ఏర్పాటు చేసుకొని దాదాపు 30 నుండి 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. కొన్ని వలస ఆదివాసి గ్రామాలకి కరెంట్ స్తంభాలు, సోలార్లు మంజూరు అయినాయి కానీ. అధికారులు కరెంట్ స్తంభాలు సోలార్లు ఏర్పాటు చేసుకోవడానికి ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతున్నారు. ప్రభుత్వాలు మళ్ళీ అన్ని వలస ఆదివాసులకి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, జాబ్ కార్డు, ఇంటి పనులు, ఈ కార్డులు ఇచ్చిన తర్వాత కనీస సౌకర్యాలకు కల్పించే దాంట్లో ప్రభుత్వం నుండి లోపం ఉందని అన్నారు. అనంతరం వలస ఆదివాసులా సమస్యలతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వలస ఆదివాసి గ్రామాలకి మౌలిక సౌకర్యాలు కల్పిస్తాము. ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తామని అన్నారు. ఏమైనా ఫారెస్ట్ నుండి అడ్డంకులు ఉన్న కూడా కచ్చితంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం, ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ చింతూరు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పోడియం లక్ష్మణ్, ముట్టం రాజయ్య, సిపిఎం పార్టీ విఆర్ పురం నాయకులు, కారం సుందరయ్య, పంకు సత్తిబాబు, నాలుగు మండలాలలో ఉన్న వలస ఆదివాసి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంగవరంలో 10 ఫలితాల్లో 66 శాతం ఉత్తీర్ణత



ఎంఈఓ 2 మల్లేశ్వరరావు





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 23:**గంగవరం మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు లో 66. 67 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి 2 మల్లేశ్వరరావు తెలిపారు. మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల నుండి 279 మంది విద్యార్థులు హాజరు కాగా 186 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానము లో గంగవరం ఆశ్రమ భాలికున్నత పాఠశాల విద్యార్థిని 506 మార్కులతో ద్వితీయ స్థానమును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గోడి మోక్ష కాంచన సింధు 504 మార్కులతోను తృతీయ స్థానంలో గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలకు చెందిన దాడి నాగ రశ్మి 497 మార్కులతో నిలిచినట్లు ఆయన తెలిపారు.

## పది ఫలితాలలో మండల విద్యార్థుల ప్రతిభ.

**ఆలమూరు, పెన్ పవర్,ఏప్రిల్ 23:**పది ఫలితాలు బుధవారం ఉదయం విడుదల కాగా ఆలమూరు మండలంలోని విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని ఎంఈఓ 1 బి అప్పాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పదవ తరగతి విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. దీనిలో ప్రభుత్వ పాఠశాల నుండి 536 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 482 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి 192 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 190 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిలో ప్రథమ స్థానంలో మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన శ్రీ సిద్ధార్థ హై స్కూల్ కి చెందిన సూరపురెడ్డి కీర్తి భావన 590 మార్కులు,ద్వితీయ స్థానంలో అదే పాఠశాలకు చెందిన పిల్లి పృథ్వి నాథ్ 588 మార్కులు, తృతీయ స్థానంలో శ్రీ బొబ్బ జయశ్రీ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన పిల్లి హారిక 587 మార్కులు సాధించి నిలిచారన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలు ప్రకారం ప్రథమ స్థానంలో పిల్లి హారిక 587 మార్కులు, ద్వితీయ స్థానంలో పిల్లి రిషితా సంతోషిని 584 మార్కులు, తృతీయ స్థానంలో డి సూర్య ప్రకాష్ 579 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారన్నారు. ఈ మేరకు ఆ విద్యార్థులను ఎంఈఓ 1 బి అప్పాజీ, ఎంఈఓ 2 పీవీ సుబ్బరాజు తో పాటుగా పలువురు ఉపాధ్యాయులు, మండల నాయకులు అభినందించారు.

## జనసేన ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడిలో మరణించిన పర్యాటకులకు నివాళులు.




**టి.నరసాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23:**కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో పర్యాటకులు మరణించిన నేపథ్యంలో జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉగ్రవాద చర్యల పై నిరసన తెలియజేస్తూ, ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారికి కన్నీటి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసేలా మూడు రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టిందిదానిలో భాగంగా టి.నరసాపురం మండలంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ లో గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు జనసేన పార్టీ మండల కార్యాలయంలో కొవ్వొత్తులతో ఉగ్రవాద దాడి హతులకుఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిలో మృతులకు సంతాపంగా ఎమ్మెల్యే బత్తుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



- పాకిస్తాన్ మూల్యం చెల్లించుకోక తప్పదు
- సంతాప దినాల్లో భాగంగా రాజానగరంలో కొవ్వొత్తుల ర్యాలీ
- జనసేన కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం

**రాజానగరం, పెన్ పవర్, ఏప్రియల్ 23:** జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలతో బుధవారం సాయంత్రం రాజానగరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుండి కొవ్వొత్తులు వెలిగించి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , బత్తుల వెంకటలక్ష్మి భారీ ర్యాలీ చేయడం జరిగింది.

కాశ్మీర్లో ఉగ్రవాది దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులు ర్యాలీతో నివాళులర్పించారు. ర్యాలీలో పాకిస్తాన్ తీవ్రవాదం నశించాలి భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ పెహల్గామ్ లో ఉగ్ర దాడి లో మరణించిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు, ఉగ్రవాది చర్యలకు పాల్పడిన వారందరూ సిగ్గుపడాలని, ఎన్డీఏ ప్రభుత్వం కాశ్మీర్ ను అభివృద్ధితో పునర్వైభవం కోసం పాటుపడుతుంటే తీవ్రవాదులు మాత్రం ప్రజలను భయభ్రాంతులకు గురి చెయ్యాలని అనుకోవడం దుర్మార్గమన్నారు. చరిత్ర చూసుకుంటే హింస ద్వారా సాధించేది ఏమీ లేదని, ఉగ్ర దాడులతో ఎన్డీఏ ప్రభుత్వాన్ని భయపెట్టాలనుకోవడం వారి అవివేకాన్ని తెలియజేస్తుందన్నారు. ఖచ్చితంగా ఉగ్ర దాడులకు ప్రతి చర్య కచ్చితంగా ఉంటుందని, రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## వ్యక్తి ఆదృశ్యంపై కేసు నమోదు

అదృశ్యం అయిన మోదుగుమూడి నాగరాజు.



**టి నరసాపురం, పెన్ పవర్, ఏప్రియల్ 23:.**వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదుచేసినట్లు ఎస్ ఐ ఎం జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామవరపుకోటకు చెందిన మోదుగుమూడి నాగరాజు (35) ఈ నెల 20వ తేదీ రాత్రి టి నరసాపురం తన చిన్న మామ కందిమళ్ల సత్యనారాయణ ఇంటి వద్దకు వచ్చి తిరిగి కామవరపుకోట తన ఇంటికి వెళుతున్నానని చెప్పి సాయంత్రం 6.30 గంటల సమయంలో బయలుదేరి వెళ్లినట్లు సత్యనారాయణ తెలిపారు. అప్పటినుండి ఇంటికి వెళ్లకపోవడంతో ఈ నెల 22వ తేదీన స్థానిక పోలీసు స్టేషన్ లో చిన్న మామ కందిమళ్ల సత్యనారాయణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అతని ఆచూకీ తెలిసిన వారు 94407 96676 కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## పదవ తరగతిలో యశస్వి ప్రతిభ



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక శ్రీ అర్క ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని బి. లక్ష్మీ సాయి యశస్వి పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల యజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. పట్టణానికి చెందిన బి. శ్రీధర్, దుర్గా సరస్వతిల కుమార్తె అయిన లక్ష్మీ సాయి యశస్వి పదవ తరగతిలో 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమస్థానం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తదితరులు విద్యార్థినిని అభినందించారు.

## పదవ తరగతి పరీక్షల్లో భాష్యం విజయకేతనం



**గోపాలపురం/దేవరపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 23.** ఈ ఏడాది జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి పేరయ్య నాయుడు తెలిపారు. పాఠశాల నుండి 53 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాక 52 మంది ప్రథమ శ్రేణిలో ఒకరు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారన్నారు. పాఠశాలలో చదివిన కే లక్ష్మీ ఐశ్వర్య 587 మార్కులతో ప్రథమ స్థాయిలో ఏ గౌతమ్ 581 ద్వితీయ, పి కావ్య 578 తృతీయ స్థాయిలో నిలిచారన్నారు. అలాగే పాఠశాలలో చదివిన 41 మంది విద్యార్థులు 500 మార్కులు పైన సాధించారని ఆయన తెలిపారు. ఈ ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారకులైన ఉపాధ్యాయులను జోనల్ ఇంచార్జ్ వి ఆంజనేయులు, అభినందించారు.

## పదవ తరగతి పరీక్షల్లో 585 మార్కులు సాధించిన జోసనశ్రీ



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23.** ఈఏడాది జరిగిన పదో తరగతి వార్షిక పరీక్షల్లో వేళ్ళ చింతల గూడెం లో ఉన్న సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు చెందిన విద్యార్థిని జోసన శ్రీ 585 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ ఎల్సి, ప్రిన్సిపాల్ సిస్టర్ సిల్బి లు తెలిపారు. అలాగే గంగ్రోతు జాహ్నవి దేవి 581 మార్కుతో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పాఠశాల నుండి 86 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 84 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## మండల టాపర్స్ కు పోలీస్ శాఖ అభినందనలు



**గంగవరం ,పెన్ పవర్, ఏప్రిల్ 23:**మండలంలోని ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గంగవరం పోలీస్ శాఖ ఘనంగా సన్మానించింది. బుధవారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో గంగవరం మండలంలోని మండల టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను గంగవరం ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులను దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని గోడి మోక్ష కాంచన సింధు, తృతీయ స్థానం సాధించిన గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని దాడి నాగ రష్మీ లను బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై రజాక్, పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటరమణ ,వీర వెంకట సత్య ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మండల టాపర్స్ కు పోలీస్ శాఖ అభినందనలు





**గంగవరం ,పెన్ పవర్, ఏప్రిల్ 23:**మండలంలోని ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గంగవరం పోలీస్ శాఖ ఘనంగా సన్మానించింది. బుధవారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో గంగవరం మండలంలోని మండల టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను గంగవరం ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులను దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని గోడి మోక్ష కాంచన సింధు, తృతీయ స్థానం సాధించిన గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని దాడి నాగ రష్మీ లను బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై రజాక్, పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటరమణ ,వీర వెంకట సత్య ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఆర్ కె.ఆర్ఐడియల్స్ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం








**టీ నర్సాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23:** రుద్రకోటరాజుగూడెంలో బుధవారం ఆర్. కే. ఆర్ ఐడియల్స్ తరుపున చలివేంద్రం ప్రారంభించారు. ప్రయాణికులకు మజ్జిగ మంచినీళ్లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కె ఆర్ ఐడియల్స్ సభ్యులు మాట్లాడుతూ2023.2024 విద్యా సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 వ తరగతి ముగ్గురు విద్యార్థులకు ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 18,000 రూపాయలు నగదు బహుమతిని అందచేయడం జరిగిందని తెలిపారు . ఈకార్యక్రమంను గత మూడు సవంత్సరాలు నుంచి కొనసాగినచ్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ కే ఆర్ ఇడియల్స్ సభ్యులు భూపతి రామారావు ఓగిరాల రాంబాబు గుండె మహారాజ్ మరియు గ్రామ వైస్ ప్రెసిడెంట్ నేతల వెంకటేశ్వరావు, ఎంపీటీసీ అర్జా బాలయ్య, విద్యా కమిటీ చైర్మన్ పోటునూరి దావీదు, అర్జాసాగర్, గ్రామ పెద్దలు మారుమూడి రాంబాబు, పోడేటి పుల్లయ్య, గంటా బాలకృష్ణ,కాకిరాల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ గిరిబాబుని కలసిన ప్రత్తిపాడు వైసిపి నాయకులు



**కిర్లంపూడి, పెన్ పవర్ ఏప్రియల్ 23:** ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబుని ప్రత్తిపాడు నియోజకవర్గంవైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శేరు కృష్ణ,డైరెక్టర్ గోళ్ల శేఖర్ బాబు, ప్రత్తిపాడు పంచాయతీ వార్డు నెంబర్ వాసా లవకుశ, కోట శాంతి మహారాజ్, గుర్రాల కృష్ణంరాజు, మద్దా చంద్రపాల్, సోమేశ్వరరావు తదితరులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేసి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసిపి నాయకులకు ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.

# జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి





**పత్రికా స్వేచ్ఛను కాపాడాలి**

**పెద్దాపురంలో జర్నలిస్టుల నిరసన**

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** జర్నలిస్ట లు, పత్రికా కార్యాలయాలపై జరుగుతున్న దాడులు అరికట్టి పత్రికా స్వేచ్ఛను కాపాడాలి అని కోరుతూ బుధవారం పెద్దాపురం పట్టణంలో జర్నలిస్ట లు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు అడపా వెంకట్రావు, రాకుర్తి రాంబాబుల ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పెద్దాపురం డీఎస్పీ, ఆర్డీవో కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలూరు జిల్లా సాక్షి కార్యాలయంపై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆయన అనుచరులు దాడి చేసి కార్యాలయంలో కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం చేయడమే కాక, విధి నిర్వహణలో ఉన్న రిపోర్టర్‌పై దాడి చేయడం దారుణమన్నారు. సాక్షి పత్రికలో వ్యతిరేక వార్త వచ్చిందని కార్యాలయంపై దాడి చేయడం, కార్యాలయ పరికరాలు ధ్వంసం చేయడం దుర్మార్గం చర్య అన్నారు. పత్రికలో వచ్చిన వార్తలో వాస్తవాలు లేకపోయుంటే దానికి వివరణ ఇవ్వాలేగానీ ఈ విధంగా కార్యాలయం, విలేఖరులపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి పత్రికా స్వేచ్ఛను కాపాడలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, అడపా శీను, ఎం. ఇర్షాద్ ఆలీ, దేవరకొండ సుధాకర్, వినాయక్, శ్రీరామ్, పచ్చిపాల ప్రసాదరావు, షేక్ మున్ని, రాము, చవ్వాకుల ఈశ్వరరావు, పాశీల ప్రసాద్, విల్సన్ రాయ్, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 86.85 శాతం ఉత్తీర్ణత

**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** గత నెలలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 251 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 218 మంది పాసై 86.85 శాతం ఉత్తీర్ణ సాధించారని ఎంఈఓ 2 వెంకటరమణ తెలిపారు.

యార్లగడ్డ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల 95 శాతం ఉత్తీర్ణత సాధించగా, దాలిపాడు ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల 88 శాతం ఉత్తీర్ణత సాధించగా, వై రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 శాతం ఉత్తీర్ణత సాధించగా, డొంకరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 95 శాతం, పనసల పాలెం ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల 82 శాతం ఉత్తీర్ణత సాధించింది. డొంకరాయి ఆశ్రమ పాఠశాల 82 శాతం ఉత్తీర్ణత సాధించగా, డొంకరాయి ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల 85 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కేజీబీవీ కి 95 శాతం ఉత్తీర్ణత దక్కింది అన్నారు. మంగంపాడు ఆశ్రమ ఉన్నత పాఠశాలకు 90 శాతం ఉత్తీర్ణత దక్కింది అన్నారు. గుర్తేడు %గూఎంసీఎ% ఉన్నత పాఠశాలకు 86 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు.

# పేద ఇంటిలో విరిసిన విద్యా కుసుమాలు.

- **హుకుంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు. మండల ఫస్ట్. మరియు ద్వితీయ స్థానాలు. గూడ. పాఠశాల విద్యార్థిని మండల మూడో స్థానాన్ని సాధించారు.**
- **విద్యార్థులు అభినందించిన. ఉపాధ్యాయ సిబ్బంది.**



**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 23.** రాష్ట్రంలో 2025 పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదల కాగా హుకుంపేట మండలం లో. మొత్తం 16 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి దీనిలో ట్రైబుల్ వెల్ఫేర్ కస్తూర్బా పాఠశాలలో కూడా కలిపి.

మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా మొత్తం విద్యార్థులు 644 మంది పరీక్షలకు. హాజరయ్యారు. కేవలం 167 మంది మాత్రమే ఉత్తీర్ణత. సాధించారు. మండల మొత్తంలో 447 మంది విద్యార్థులు పది పరీక్షలు తప్పారు. హుకుంపేట ప్రభుత్వ పాఠశాలలో 72 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 14 మంది ఉత్తీర్ణత. అయ్యారు. హుకుంపేట.ప్రభుత్వ పాఠశాలకు. చెందిన.

సప్ప శ్రీ భువనేశ్వరి 600 మార్కులు గాను 446 మార్కులను సాధించి మండల ఫస్ట్ గా. అదే పాఠశాల చెందిన. చీకటి ఈశ్వరరావు 600 మార్కులు గాను. 45 మార్కులు సాధించి. మండల రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జి టి డబ్ల్యూ. బాలికలు గూడ పాఠశాలకు చెందిన వంతల మేరీ. 600 మార్పులకు గాను 448 మార్కులు సాధించి మండల మూడవ స్థానాన్ని. సాధించుకున్నారు.

అలాగే జి. టి. డబ్ల్యూ. బాలుర 1 పాఠశాలలో. 45 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా పదిమంది విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారు . గొల్లూరి వంశీ 600 మార్కులు గాను 367 మార్కులను సాధించి

జి. టి.డబ్ల్యు.1 పాఠశాలలో మొదటి స్థానాన్ని సాధించారు. డుంబేరి. తరుణ్ 6 మార్పులకు గాను 361 మార్కులను సాధించి రెండవ స్థానంలో ఉన్నారు.

జి.టి. డబ్ల్యూ.2 ఆసమ పాఠశాలలో 41 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 18 మంది విద్యార్థులు పాస్ అయ్యారు కొర్ర కృష్ణ 600 మార్కులకు గాను 394 మార్కులు సాధించి ఆ పాఠశాల మొదటి స్థానంలో ఉన్నారు. సోకిలి నాగేంద్ర 600 మార్కులకు గాను 393 మార్కులు సాధించి రెండవ స్థానంలో ఉన్నారు.

అలాగే హుకుంపేట కస్తూరిబా పాఠశాలలో 38 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొనగా కేవలం ఎనిమిది మంది ఉత్తీర్ణత సాధించారు. శ్రీధరి శ్రావణి. 600 మార్కులకు గాను 357 మార్కులను సాధించి ఆ పాఠశాలలో మొదటి స్థానంలో ఉన్నారు . ఈర్గుల. ఒలివ 600 మార్కులకు గాను 327 మార్కును సాధించి కస్తూర్బా హుకుంపేట పాఠశాలకు రెండవ స్థానంలో నిలిచారు.

అని ఎంఈఓ చెల్లయ్య ఎంఈఓ 2 ఈశ్వరరావు తెలిపారు అయితే విద్యార్థుల తల్లిదండ్రులందరూ వ్యవసాయ కూలీలని. సెలవు దినాల్లో విద్యార్థులు. వ్యవసాయ పనులు చేసుకుంటూ. కూడా వారు మంచి ఫలితాలు సాధించారు. ఆయన అన్నారు అలాగే మండల మొదటి స్థానం సాధించిన

సప్ప శ్రీ భువనేశ్వరికు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. సువర్ణ రాజు. మరియు పాఠశాల ఉపాధ్యాయులు. మరియు ఎంఈఓ చెల్లయ్య ఎంఈఓ 2 ఈశ్వరరావు అభినందనలు. తెలియజేశారు.

# గృహాలు సమస్యలపై కలెక్టర్,కు వినతిపత్రం అందజేత



**-వడ్డిగూడెం పంచాయితీ పరిధిలోని నిర్వాసితులు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రల్.23**

జిల్లా కలెక్టర్,ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్,లో

మండలంలోని వడ్డిగూడెం పంచాయితీ పరిధిలో ఉన్న నిర్వాసితులు గృహాల సమస్యలపై బుధవారం జిల్లా కలెక్టర్,కు వినతిపత్రం అందజేశారు.గిరిజనేతలైన తమకు జంగారెడ్డిగూడెం మండలం తాడ్వాయిలో కాకుండా వేరే చోట గృహాలు నిర్మాణం స్థలాలు కేటాయించి తమ కుటుంబాలకు తగిన ఉపాధి అవకాశాలు చూపించాలని, ప్రతి.పి.డి.ఎఫ్.కు పది హేను లక్షలు పరిహారం క్రింద ఇప్పించగలరని,కోరారు.18.సంవత్సరాలు నిండిన వారికి ప్రతి నోటిఫికేషన్,లో అన్యాయం జరుగుతుందని,వారికి ప్రత్యేకంగా నోటిఫికేషన్ వేసి భాధిత కుటుంబాలను ఆదుకోవాలని,నిర్వాసిత బృందం సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు.వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో 2000 వరకు పి.డి.ఎఫ్.ఉంటే 1350 మాత్రమే పేర్లు రావడం జరిగిందని,మిగతా వారి పేర్లు రాలేదని,మిగిలిన పేర్లను కూడా లిస్టులో కలిపి తగిన న్యాయం చేయాలని,వారు కోరారు.గృహాలు పరిహారంలో కూడా తగిన న్యాయం చేయాలని, 2022.ఎస్.ఆర్.రేట్లు ప్రకారం ఇస్తూ పోలవరం ప్రాజెక్టు అనుబంధా శాఖలలో నిర్వాసితుల కుటుంబాలకు 50శాతం ఇవ్వాలని,దాని నిమిత్తం ప్రభుత్వాన్ని కు తగిన సిఫారసు చేయాలని,వారు కోరారు. ఉన్నతాధికారులను కలిసిన వారిలో కడుపు రమేష్,,గూటలా శ్రీనివాస్, ముత్యాల సిద్ధు,బొడ్డు సత్యనారాయణ,బొర్రా నర్సింహారావు,ముత్యాల జలబాబు,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**చింతూరు,పెన్ పవర్ ఏప్రిల్ 23:**ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈవారం 146 దరఖాస్తులు రావడం జరిగిందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులకు సంబంధించిన ఆరండర్ ప్యాకేజీకి 67 దరఖాస్తులు, భూ సమస్యలకు సంబంధించిన 10 దరఖాస్తులు, జీవన ఉపాధికి ఒక దరఖాస్తు, స్కూల్ అడ్మిషన్ కొరకు ఐదు దరఖాస్తులు, ఇతరులు 63 దరఖాస్తులు రావడం జరిగిందని, అదేవిధంగా వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బాలకృష్ణ, చంద్రశేఖర్, నరసయ్య, వెంకటేశ్వరరావు, నాగమణి, లక్ష్మీపతి, ఏపీవో జనరల్ జనార్ధన రావు ,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం. రుక్మాండయ్య, ఎడియం, హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య వెలుగు ఎపిడి దేగలయ్య, సివిల్ సప్లై ఏయంఓ విజయ భాస్కర్, తాసిల్దార్ యస్. చిరంజీవి, ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేయాలి

**మున్సిపల్ ఆర్డీ నాగనరసింహారావు**



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 23 :** మున్సిపాలిటీల అభివృద్ధికి సహకరిస్తూ అదేస్థాయిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన, సకాలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ ఆర్డీ సీహెచ్ నాగనరసింహారావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఆయన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణాల్లో ఆదాయ వనరులు పెంపు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించి ముందుకు సాగాలన్నారు. ఆస్తి పన్ను, త్రాగునీరు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు నూరుశాతం పూర్తిచేయాలన్నారు. ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వం వడ్డీ రాయితీని కల్పించిన విషయంపై అవగాహన కల్పించాలన్నారు. ఆదాయం వచ్చే వనరులపై దృష్టి సారించాలన్నారు. పట్టణంలో శానిటేషన్ మెరుగుపరచాలని శానిటరీ ఇనస్పెక్టర్ ను ఆదేశించారు. అనంతరం పలు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.వి. పద్మావతి, ఆర్ఓ వేదుల చంద్రశేఖరం, టీపీవో సిహెచ్ ఫణికుమార్, డీఈ డి.ఎస్.ప్రకాశరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాక్ పేసర్ అత్యుత్సాహం.. తలకేసి బాదడంతో ఉస్మాన్ ఖాన్‌కు తీవ్ర గాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్ లో ఎక్కడా జరగని ఊహించని సంఘటనలు పాక్ క్రికెట్ లో జరుగుతాయి. వీరు చేసే వింత పనులకి ఆశ్చర్యం కలగక మానదు. తాజాగా అలాంటి సంఘటన ఒకటి పాకిస్థాన్ సూపర్ లీగ్ లో చోటు చేసుకుంది. పీఎస్ఎల్ లో భాగంగా మంగళవారం(ఏప్రిల్ 22) ముల్తాన్ సుల్తాన్స్, లాహోర్ ఖలందర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో

జరిగిన వింత సంఘటన ఒకటి వైరల్ గా మారుతుంది. ఫాస్ట్ బౌలర్ ఉబైద్ షా అత్యుత్సాహం కారణంగా తమ జట్టు ఉస్మాన్ ఖాన్ గాయాలపాలయ్యాడు. 229 పరుగుల లక్ష్య ఛేదనలో లాహోర్ ఖలందర్స్ విజయం కోసం పోరాడుతోంది. ఇన్నింగ్స్ 15 ఓవర్ చివరి బంతికి ఉబైద్ షా ఒక స్లో బాల్ తో బిల్లింగ్స్ ను ఔట్ చేశాడు. మ్యాచ్ లో ఈ వికెట్ కీలకం కావడంతో ఉబైద్ షా ఆనందానికి అవధులు లేకుండా పోయింది. సంతోషంతో సెలెబ్రేషన్ ఓ రేంజ్ లో చేసుకున్నాడు. ఈ క్రమంలో నియంత్రణను కోల్పోయాడు. సహచర వికెట్ కీపర్ ఉస్మాన్ ఖాన్ కు హైఫై ఇచ్చే ప్రయత్నంలో అతని తలకేసి గట్టిగా బాదాడు. అత్యుత్సాహంలో ఉబైద్ షా తన అరా చేతితో ఉస్మాన్ తలను గట్టిగా కొట్టడంతో నొప్పితో అక్కడే పడిపోయాడు. హెల్మెట్ లేకుండా ఉండడంతో ఒక్కసారిగా ముల్తాన్ శిబిరంలో ఆందోళన కలిగింది. వెంటనే వైద్య శిబిరం వచ్చి అతనికి చికిత్స ఇవ్వడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ మ్యాచ్ లో ఉబైద్ షా 4 ఓవర్లలో 33 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. మరోవైపు బిల్లింగ్స్ 23 బంతుల్లోనే 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 43 పరుగులు చేసి ముల్తాన్ ను వణికించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ముల్తాన్‌లో సుల్తాన్స్ 33 పరుగుల తేడాతో లాహోర్ ఖలందర్స్ పై ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ముల్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో లాహోర్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 195 పరుగులు మాత్రమే చేయగలిగింది.

# వార్నర్, గిల్ క్రిస్ట్ కాదు.. ఐపీఎల్ చరిత్రలో అతడే బెస్ట్ ఆస్ట్రేలియన్ ప్లేయర్: ఆరోన్ ఫించ్




ఐపీఎల్ చరిత్రలో ఆస్ట్రేలియా క్రికెటర్లు చూపిన ప్రభావం అంతా ఇంతా కాదు. 2008లో ప్రారంభమైన ఈ మెగా లీగ్ లో ఆసీస్ క్రికెటర్ల హవా ప్రతి సీజన్ లో నడుస్తూనే ఉంటుంది. మాథ్యూ హేడెన్, మైఖేల్ హస్సీ,ఆడమ్ గిల్ క్రిస్ట్, రికీ పాంటింగ్,షేన్ వాట్సన్, గ్లెన్ మెగ్రాత్ లాంటి దిగ్గజ క్రికెటర్లు తమ ప్రభావాన్ని చూపగా.. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్ తమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించారు. అంతర్జాతీ క్రికెట్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ ప్లేయర్ గా రికార్డ్ ఉన్న ఆరోన్ ఫించ్.. ఐపీఎల్ లో మాత్రం రాణించలేకపోయాడు.

ఈ మాజీ ఆస్ట్రేలియా కెప్టెన్ చాలా ఫ్రాంచైజీలకు ఆడినా అంచనాలు అందుకోలేకపోయారు. అయితే ఈ మెగా లీగ్ లో తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పాడు. ఈఎస్పియన్ క్రిక్ ఇన్ఫో తో ఇటీవల జరిగిన సంభాషణలో ఆస్ట్రేలియా వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ మాట్లాడాడు. ఇందులో భాగంగా ఐపీఎల్ చరిత్రలో అత్యుత్తమ ఆస్ట్రేలియన్ ఆటగాడిని ఎంచుకోవాలని ఆరోన్ ఫించ్ ను అడిగారు. ఆప్షన్స్ కూడా ఇస్తూ మైఖేల్ హస్సీ, గ్లెన్ మాక్స్వెల్, ఆడమ్ గిల్ క్రిస్ట్, మాథ్యూ హేడెన్, రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్ పేర్లను ఈ ఆసీస్ క్రికెటర్ ముందు ఉంచారు. ఈ లిస్ట్ చూసిన తర్వాత ఫించ్ వీరందరినీ వదిలేసి ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ ను లీగ్ లో అత్యుత్తమ ఆస్ట్రేలియన్ ప్లేయర్ గా ఎంచుకోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. వార్నర్, గిల్ క్రిస్ట్ గతంలో హైదరాబాద్ జట్లకు టైటిల్స్ అందించారు. వీరిద్దరినీ కాదని వాట్సన్ ను సెలక్ట్ చేసుకున్నాడు. వాట్సన్ తొలి సీజన్ నుంచి అద్భుతంగా ఆడుతున్నాడు. ప్రారంభంలో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన ఈ ఆసీస్ ఆల్ రౌండర్ తొలి సీజన్ లోనే రాజస్థాన్ టైటిల్ గెలవడంతో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత చెన్నై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో పెద్దగా రాణించకపోయినా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున అదరగొట్టాడు.

# సొంతగడ్డపై బంగ్లాదేశ్‌కు బిగ్ షాక్.. నాలుగేళ్ల తర్వాత జింబాబ్వేకు టెస్ట్ విజయం



టెస్ట్ క్రికెట్ లో జింబాబ్వే చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. సిల్హెట్ వేదికగా బంగ్లాదేశ్ పై జరిగిన మ్యాచ్ లో మూడు వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. బుధవారం (ఏప్రిల్ 23) 174 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసి బంగ్లాదేశ్ కు షాక్ ఇచ్చింది. బంగ్లాదేశ్ వెళ్లిన జింబాబ్వే ఈ సంచలన విజయాన్ని నమోదు చేయడం విశేషం. నాలుగేళ్ల తర్వాత జింబాబ్వే టెస్టుల్లో విజయం సాధించడంతో వారి సెలెబ్రేషన్స్ ఓ రేంజ్ లో సాగాయి. చివరిసారిగా మార్చి 2021లో ఆఫ్ఘనిస్తాన్‌పై జింబాబ్వే టెస్ట్ గెలిచింది. 174 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వేకు అదిరిపోయే ఆరంభం లభించింది. తొలి వికెట్ కు ఓపెనర్లు బెన్ కరన్ (44), బెన్నెట్ (54) 95 పరుగులు జోడించి విజయాన్ని ఖాయం చేశారు. అయితే ఈ దశలో బంగ్లాదేశ్ బౌలర్లు చెలరేగారు. ఒక్కసారిగా విజృంభించి వికెట్లు తీస్తాడం స్టార్ట్ చేశారు. 50 పరుగుల వ్యవధిలో 6 వికెట్లు తీసి జింబాబ్వేను ఒత్తిడిలో పడేశారు. చివర్లో వెస్లీ మాధేవేరే(19లి) జాగ్రత్తగా ఆడుతూ సంచలన విజయాన్ని అందించాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో 9 వికెట్లు పడగొట్టిన బ్లెస్సింగ్ ముజారబానీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. బంగ్లా మూడో రోజు 4 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసిన బంగ్లాదేశ్ 255 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ నజ్ముల్ శాంటో (60 బ్యాటింగ్) ఓవర్ నైట్ స్కోర్ వద్ద ఔటయ్యాడు. ముజారబానీ 6 వికెట్లు తీసుకోగా.. చివర్లో లోయర్ ఆర్డర్ ను వెల్లింగ్టన్ మసకడ్జా పెవిలియన్ కు పంపాడు. అంతక ముందు జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 273 రన్స్ వద్ద ఆలౌటైంది. ఫలితంగా మొదటి ఇన్నింగ్స్‌లో ఆ జట్టుకు 82 రన్స్ ఆధిక్యం లభించింది. సీన్ విలియమ్స్ (59), బ్రియాన్ బెనెట్ (57) హాఫ్ సెంచరీలతో రాణించారు. బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్ లో 191 రన్స్‌కే ఆలౌటైంది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్ లో జింబాబ్వే 1-0 ఆధిక్యంలో నిలిచింది.



**మీనాక్షి చౌదరి యొక్క లేటెస్ట్ లుక్స్ డ్రీమ్ క్లోసెట్ నుండి సూటిగా ఉన్నాయి**

# బలగం భామ వాటితో సరిపెడుతోంది..!

చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిన వారికి పెద్దయ్యాక సినిమా ఆఫర్లు రావడం చాలా అరుదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా వాళ్లని చూసిన ఆడియన్స్ పెద్దయ్యాక వారు లీడ్ రోల్స్ చేసినా ఆడియన్స్ ఇంప్రెస్ అవుతారా లేదా అన్నది చెప్పడం కష్టం. అలా చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి సక్సెస్ అయిన తరుణ్ కూడా కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు చేసిన సినిమాల వల్ల ఫేడవుట్ అయిపోయాడు. ఇక చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి హీరోయిన్ గా



కూడా చేసిన భామలు ఉన్నారు. వారిలో ఎవరు టాప్ రేంజ్ కి వెళ్లింది లేదు. ఈ క్రమంలో చైల్డ్ రోల్స్ చేసి మెప్పించిన కావ్య కళ్యాణ్ రామ్ మసూధ తో తిరిగి ఎంట్రీ ఇచ్చి బలగం సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. బలగం హిట్ తర్వాత ఒకటి రెండు సినిమాలు చేసిన కావ్య ఆ తర్వాత ఎందుకో అవకాశాలు అందుకోలేదు. సినిమా ఛాన్స్ లు ఎలా ఉన్నా అమ్మడు ఫోటో షూట్స్ తో మాత్రం కేక పెట్టిస్తుంది. సినిమాల్లో ఛాన్స్ లు రావాలంటే ఫోటో షూట్స్ తప్పనిసరి అనే విషయాన్ని కనిపెట్టిన అమ్మడు రకరకాల ఫోటో షూట్స్ తో రచ్చ రచ్చ చేస్తుంది. ఒక మోస్తారు ఇమేజ్ ఉన్న హీరోయిన్స్ కూడా సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంటారు. అందుకే కావ్య కళ్యాణ్ రామ్ కూడా అదే దారిలో అటు సినిమాల లెక్క ఎలా ఉన్నా సరే ఫోటో షూట్స్ విషయంలో మాత్రం చాలా ఫోకస్డ్ గా ఉంది. కావ్య ఫోటో షూట్స్ లో ఏదో తెలియని మ్యాజిక్ ఉంటుంది. అందుకే అమ్మడు ఎప్పుడు ఫోటో షూట్ చేసినా కూడా అది వైరల్ అవుతుంది. ముఖ్యంగా అమ్మడు శారీతో చేసే ఫోటో షూట్స్ కి ఫాలోవర్స్ పిచ్చెక్కిపోతున్నారు. తెలుగు హీరోయిన్స్ లో తనకంటూ ఒక సెపరేట్ ఐడెంటిటీ రావాలని ట్రై చేస్తున్న అమ్మడు ఫోటో షూట్స్ ని బ్లాక్ బస్టర్ అనిపిస్తుంది. ఐతే ఇలా ఫోటో షూట్స్ తో సరిపెట్టడమేనా సినిమాలు చేసేది ఏమైనా ఉందా అన్న కామెంట్స్ వినిపిస్తున్నా ఎవరు ఏమైనా అనుకోని తను చేసేది చేసుకుంటూ వెళ్తానని అంటుంది అమ్మడు. అంతేకాదు ఖాళీగా ఉన్నాం కదా అని ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా చేయకుండా కథల విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది కావ్య. అందుకే వరుస సినిమాలు చేయట్లేదని తెలుస్తుంది. మరి కావ్య కళ్యాణ్ రాం నెక్స్ట్ సినిమా ఏది అవుతుంది. ఫోటో షూట్స్ లో కాకుండా ఆమెను తెర మీద ఎప్పుడు చూస్తామంటూ ఆడియన్స్ ఆసక్తి చూపిస్తున్నారు.



**కోర్టు నటి తన ఇన్‌స్టా టు సినిమా గ్లో-అప్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com